వెల్దుర్తిలో రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

భద్రత లేని సెక్యూరిటీ గార్డులు

- వేతనాల చెల్లింపులో ఏజెన్సీ ఇష్టారాజ్యం - చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కర్నూలు మెడికల్ కళాశాల, ప్రభుత్వ కంటి ఆసుపత్రిలో రేయి పగలు కష్టపడి విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులకు ఉద్యోగ భద్రత కరువైంది. వేతనాలు ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయ పరిస్థితిలో వారి జీవితాలు అగమ్య గోచరంగా తయారయ్యాయి...

కర్నూలు జిజిహెచ్‌లో సుమారు 250 మంది, మెడికల్ కళాశాలలో 33 మంది, ప్రభుత్వ కంటి ఆసుపత్రిలో 11 మంది సెక్యూరిటీ గార్డులు పని చేస్తున్నారు. నెలనెలా వేతనాలు చెల్లించేందుకు ఎక్స్‌పర్ట్ ఏజెన్సీ సంస్థకు ప్రభుత్వం ఒప్పందం మేరకు అధికారాలు అప్పగించింది. ఎక్స్‌పర్ట్ సంస్థ పక్షాన విధులు నిర్వహించేందుకు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా సర్వేశ్వరయ్యను సంస్థ ఎమ్‌డి.కరీముల్లా నియమించారు. కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో, ప్రభుత్వ కంటి ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న 285 మంది సెక్యూరిటీ గార్డులకు రెండు నెలల వేతనాలను ఏజెన్సీ యాజమాన్యం పెండింగ్లో పెట్టింది. కర్నూల్ మెడికల్ కళాశాలలో హాస్టల్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సుమారు 33 మంది సెక్యూరిటీ గార్డులకు ఐదు నెలలుగా జీతాలు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచారు. ఒకే ఏజెన్సీ కింద పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు వేతనాలను చెల్లించడంలో ఏజెన్సీ ఎమ్‌డి.కరీముల్లా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సిఐటియు నాయకులు ఆందోళనలు చేపట్టారు. వేతనాల చెల్లింపు విషయంలో జరుగుతున్న జాప్యాన్ని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట రంగారెడ్డి, కెఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఏజెన్సీ విషయంలో రాజకీయ ఒత్తిళ్లు అధికంగా ఉన్నాయని, ఏజెన్సీపై ఎలాంటి చర్యలు తీసుకోలేని నిస్సహాయ స్థితిలో వైద్య అధికారులు ఉన్నారని సిఐటియు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నలిగిపోతున్న సెక్యూరిటీ గార్డుల జీవితాలు

ఏజెన్సీ, అధికారుల మధ్యన సెక్యూరిటీగార్డుల జీవితాలు నలిగిపోతున్నాయి. ఎక్స్‌పర్ట్ ఏజెన్సీ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనం చెల్లించాల్సి ఉంది. అంటే దినసరి వేతనం కింద ఒక రోజుకు రూ.585 చొప్పున నెలకు రూ 17,550 చెల్లించాల్సి ఉంది. ఏజెన్సీ యాజమాన్యం ఒక్కొక్కరికి నెలకు రూ.11,550 చెల్లిస్తూ చేతులు దులుపుకుని సుమారు రూ.6000 స్వాహా చేస్తోందని సిఐటియు నాయకులు నిర్వహించిన ఆందోళన కార్యక్రమాల్లో స్పష్టం చేస్తున్నారు.

జిజిహెచ్‌లోని ఎక్స్‌పర్ట్ ఏజెన్సీ సంస్థ కార్యాలయం

భారంగా మారిన కుటుంబ పోషణ

చాలీచాలని వేతనాలతో సెక్యూరిటీ గార్డులు తమ కుటుంబాలను పోషించుకోలేక వేదన పడుతున్నారు. కనీస వేతనం కింద రూ.17,550 రావాల్సి ఉండగా రూ.2 వేలు కటింగ్ పోను కేవలం రూ.9,550 చెల్లిస్తున్నారు. ఈ వేతనాలు కూడా సక్రమంగా బ్యాంకు ఖాతాలకు జమ చేయడం లేదు. ఐదు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో పండగలు, శుభకార్యాలు ఉన్న సెక్యూరిటీ గార్డులు అప్పులు చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. కర్నూలు నగరంలో అధికార పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నగాని సెక్యూరిటీ గార్డ్స్ జీవితాల్లో మార్పులు తీసుకురావడానికి ప్రయత్నించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలి

- మారెళ్ళ రామాంజనేయులు, సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి

కర్నూలు మెడికల్ కాలేజ్, జిజిహెచ్, కంటి ఆసుపత్రులలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనాలు చెల్లించాలి. ఎక్స్‌పర్ట్ సంస్థ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం మేరకు నెలనెలా వేతనాలు క్రమం తప్పకుండా చెల్లించాలి. వేతనాలు పెండింగ్లో పెట్టడం వలన వారి కుటుంబ పోషణ భారంగా ఉంది. అప్పులు చేసి మరి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.

సెక్యూరిటీ గార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- రామకృష్ణ, సిఐటియు నగర ఉపాధ్యక్షులు

జిజిహెచ్‌లో, కెఎంసిలో, ప్రభుత్వ కంటి ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. సుమారు 11 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైంది. విధులు నిర్వహిస్తున్న సమయంలో ఎలాంటి తప్పులు చేయకపోయినా చిన్న చిన్న పొరపాట్లు చూపి ఉద్యోగాల నుంచి తప్పించడం తగదు. తొలగించిన సెక్యూరిటీ గార్డుల స్థానంలో లక్ష రూపాయలు లంచం తీసుకుని కొత్తవారిని నియమించుకోవడం ఎక్స్పెర్ట్ ఏజెన్సీకి తగదు. ఇలాంటి అవినీతి అంశాలపై వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలి. మహిళా సెక్యూరిటీ గార్డులపై సెక్యూరిటీ సూపర్‌వైజర్ల లైంగిక వేధింపులను అరికట్టడంలో వైద్యాధికారులు విఫలం చెందారు.

ఉపాధి కల్పనకే 'ఫిష్ ఆంధ్ర'

- కలెక్టర్ డాక్టర్ సృజన
- 'ఫిష్ ఆంధ్ర' రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - వెల్దుర్తి

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం 'ఫిష్ ఆంధ్ర' పథకం చేపడుతోందని కలెక్టర్ డాక్టర్ జి.సృజన, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తెలిపారు. మంగళవారం ప్రభుత్వ ప్రోత్సాహంతో వెల్దుర్తి జాతీయ రహదారిలో ఏర్పాటు చేసిన 'ఫిష్ ఆంధ్ర' సూపర్ రెస్టారెంట్‌ను, వెండింగ్ వెహికల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పిఎంఎంఎస్‌వై పథకం కింద 60 శాతం సబ్సిడీతో రూ.20 లక్షల విలువ గల 'ఫిష్ ఆంధ్ర' సూపర్ రెస్టారెంట్, 40 శాతం సబ్సిడీతో రూ.20 లక్షల విలువ గల ఫోర్ వీలర్ వెండింగ్ ఐషర్ వెహికల్ ప్రారంభించినట్లు తెలిపారు. చేపలు, రొయ్యల వినియోగం పెంచడం, మత్స్య పరిశ్రమను ప్రోత్సహించడం, నాణ్యమైన చేపలతో ప్రజారోగ్యాన్ని పెంచడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని వివరించారు. జిల్లా మత్స్య శాఖ జెడి శ్యామల, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, జడ్‌పిటిసి సుంకన్న, సర్పంచి ముత్యాల శైలజ, ఫిష్ ఆంధ్ర నిర్వాహకులు వెంకటేశ్వరమ్మ, కరుణాకర్ దంపతులు, వేణుగోపాల్, వెహికల్ లబ్ధిదారుడు నరసాపురం శీలం వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మత్స్యకారులకు పూర్తిస్థాయి ప్రోత్సాహం
- కలెక్టర్ సృజన

కర్నూలు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను మత్స్యకారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సృజన సూచించారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ సృజన, ఎపి బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శివ శ్యామల కుమారి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, మత్స్యశాఖ జెడి శ్యామల, మత్స్యకార సొసైటీ సభ్యులు, ఆక్వా రైతులు పాల్గొని వీక్షించారు. మత్స్యకారుల ఆర్థిక ఆదాయాన్ని పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని బ్యాంకుల ద్వారా రుణాలు అందజేయడంతో పాటు సబ్సిడీ, సీడ్ లింక్స్, బోట్లకు అవసరమైన ఇంధన సబ్సిడీ అందించడం ద్వారా వారికి ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు.

డిసెంబర్ 15 కల్లా 17 వేల ఇళ్లు పూర్తి

డిసెంబర్ 15 కల్లా జిల్లాలో 17 వేల గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ సృజన ఆదేశించారు. పలు అంశాలపై మండల, జిల్లాస్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రోజురోజుకు ఫార్మ్ ఎక్కువగా వస్తూనే ఉంటాయని తెలిపారు. వచ్చిన ఫార్మ్‌ను ఎప్పటికప్పుడు డిస్పోస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, ఫొటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్‌కు సంబంధించి చెక్ లిస్ట్ జనరేట్ చేయడంలో పురోగతి లేదని తెలిపారు. కోడుమూరు, ఆలూరు, ఎమ్మిగనూరు మండలాలు అట్టడుగు స్థాయిలో ఉన్నాయన్నారు. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, ఫొటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ ఫార్మ్ జనరేట్ చేసే పనుల్లో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిసెంబర్ 15 నాటికి ఫైనల్ ఆర్ఒఆర్ పూర్తి చేసేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీలకు పనులు కల్పించడంలో 82 శాతం పురోగతి సాధించారని, వెల్దుర్తి, క్రిష్ణగిరి, కోసిగి మండలాలు తక్కువ శాతం పురోగతి సాధించారని తెలిపారు. పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒలను ఆదేశించారు.

మత్స్యకారుల దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

- దిశా డీఎస్పీ సుధాకర్ రెడ్డి
- సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగి జాగ్రత్తలు తీసుకోవాలని దిశా డీఎస్పీ ఐ.సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎస్పీ జి.కృష్ణకాంత్ ఉత్తర్వుల మేరకు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో 'సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన'పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు డబ్బులు దోచుకుంటున్నారని తెలిపారు. వాట్సప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ-మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. విద్యార్థులు, యువకులు అనవసర లింక్‌లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు, నష్టాలపై, గుర్తుతెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్, వాట్సప్, ఫేస్‌బుక్, చాటింగ్‌కు దూరంగా ఉండాలని, ఒటిపిలు వస్తే ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి, యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షణ అయితే వచ్చే నష్టాలు, కుటుంబ సభ్యులు పొందే దుఃఖాలు వివరించారు. మహిళలపై జరిగే నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళా చట్టాలు, మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిశా యాప్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కర్నూలు దిశా పోలీసు స్టేషన్ సిఐ కళా వెంకటరమణ, జిల్లా స్పోర్ట్స్ సిఇఒ రమణ, సెయింట్ జోసెఫ్ కళాశాల అకాడమిక్ డీన్ వై.శౌరీలు రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.శాంత, ఉప ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సివి.సత్యనారాయణ, సాంస్కృతిక, సాహిత్య కమిటీ ఇన్‌ఛార్జ్ ఆశా పర్వీన్, మహిళ పోలీసులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న దిశా డీఎస్పీ సుధాకర్ రెడ్డి

రైతులకు న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలి

- ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

కర్నూలు మండలం దుద్యాల గ్రామంలో నేషనల్ హైవే కోసం 50 మంది రైతుల నుంచి భూములు సేకరిస్తున్నారని, భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌కు బాధిత రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడారు. భూముల విలువ కట్టడంలో ప్రభుత్వ అధికారుల్లో చాలా లోపం ఉందని తెలిపారు. ఎక్కువ ధర ఉన్న మార్కెట్ విలువను తీసుకోకుండా అత్యంత తక్కువ ధరను ఉన్న మార్కెట్ విలువ తీసుకోవడం సమంజసం కాదని చెప్పారు. గ్రామంలోని భూములు మూడు కార్లు పంటలు పండుతాయని, భూముల విలువ ఒక ఎకరాకు రూ.1.50 కోట్ల నుంచి రూ.2 కోట్ల వరకు ధర పలుకుతుందని తెలిపారు. అలాంటి భూములకు రూ.7.50 లక్షల నష్టపరిహారం ధర కట్టి ఇవ్వడం ప్రభుత్వానికి తగునా అని ప్రశ్నించారు. భూసేకరణ జరిగే సందర్భంలో నోటీసులు ఇవ్వడం, గ్రామసభలు నిర్వహించడం, రైతుల ఆమోదం తీసుకోవడం వంటి ప్రక్రియ జరగలేదని తెలిపారు. నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం ఏమిటని నిలదీశారు. ఇందులో ఉన్న రహస్యం ఏమిటని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనాల పేరుతో రైతుల పొట్ట కొట్టడం ఏమిటని ప్రశ్నించారు. సరైన నష్టపరిహారం ఇవ్వకుండా భూములు తీసుకుంటే బలవంతపు భూసేకరణ అవుతుందని, రైతులను మెప్పించి ఒప్పించి వారికి న్యాయం చేసి చట్ట ప్రకారం తీసుకోవడం కాదని తెలిపారు. తక్షణమే కలెక్టర్ స్వయంగా జోక్యం చేసుకొని అక్కడి భూములను పరిశీలించి రైతులందరికీ న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న రామకృష్ణ, రైతులు

దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న ఎఒ

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎఒ

ప్రజాశక్తి - సి బెళగల్ : మండలంలోని ఆయా గ్రామాల్లో వర్షాభావ పరిస్థితులతో దెబ్బతిన్న పంటలను ఎఒ మల్లేష్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లి, మిరప, పత్తి, పూర్తిగా దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. వేరుశెనగ, కంది, వరి మోస్తరుగా దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రభుత్వం కరువు మండలంగా సి.బెళగల్‌ను ప్రకటించిందని, రైతులకు పరిహారం చెల్లించేందుకు జాబితా తయారు చేయాలని ఆదేశించారు.

కర్నాటక మద్యం పట్టివేత

ప్రజాశక్తి - సి బెళగల్ : మండలంలోని కంబదహాల్ గ్రామంలో కర్నాటక మద్యాన్ని ఎస్ఐ మన్మథ విజయ్ మంగళవారం పట్టుకున్నారు. సమాచారం మేరకు ఎస్ఐ సిబ్బందితో వెళ్లి అక్రమ మద్యంపై తనిఖీలు చేపట్టారు. గ్రామంలోని బోయ మద్దిలేటి, బోయ నీలకంఠలు కర్నాటక మద్యం టెట్రా 90 ఎంఎల్ ప్యాకెట్లు అమ్ముతుండగా పట్టుబడ్డారు. వారి వద్ద నుండి 30 పాకెట్లు స్వాధీనం చేసుకొని, వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తుగ్గలి : గ్రామాల అభివృద్ధే వైసిపి ధ్యేయమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. మంగళవారం మండలం పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో రూ.80 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ తదితర భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సౌలభ్యం కోసం అని గ్రామ పంచాయతీలలో సచివాలయాలను ఏర్పాటు చేశారని తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసి చూపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు జిట్టా వరలక్ష్మి , బాణావత్ లక్ష్మి, జడ్పీటీసీ పులికొండ, ఎంపీటీసీ భారతమ్మ, నాయకులు రామచంద్ర రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, నగేష్ యాదవ్, నారాయణ నాయక్, హనుమంతు, సొసైటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీలు మల్లికార్జున రెడ్డి, నాగప్ప, మోహన్ రెడ్డి, టీఎండ్ హుస్సేని, చాంద్ బాషా, నాగభూషణం రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి, ఈఓఆర్డి తిరుపాల్, ఏఓ పవన్, కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సెన్సార్ సిసి కెమెరాలతో జరిమానాలు తగదు

- పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆటో కార్మికులు ధర్నా

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

నగరంలో కొన్ని కూడళ్లలో సెన్సార్ సిసి కెమెరాలు పెట్టి ఆటో కార్మికులపై జరిమానాలు విధించడం తగదని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇ.పుల్లారెడ్డి అన్నారు. తప్పు చేయకున్నా జరిమానాలు విధిస్తున్నారంటూ ఆటో కార్మిక బాధితులు పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కర్నూలు నగరంలోని అశోక నగర్‌లో సెన్సార్ సిసి కెమెరాల ఎదుట ధర్నా చేపట్టారు. రూ. 600 సంపాదిస్తే రహస్య కెమెరాలతో రూ. 300 జరిమానా విధిస్తే ఎలా జీవించాలని కొందరు ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇ .పుల్లారెడ్డి, నగర నాయకులు ఎం.నాగరాజు మాట్లాడుతూ ఏటా ఇంటి పన్నులు, నెల నెలా కరెంటు చార్జీలు, రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో పేద మధ్యతరగతి ప్రజలు జీవించడమే కష్టంగా మారిందన్నారు. సెన్సార్ కెమెరాల ద్వారా వేసిన జరిమానాలపై పోలీసులు వాహనాన్ని స్టేషన్లో పెట్టి రవాణా అధికారులకు జరిమానా చెల్లించి వాహనాన్ని తీసుకుపోవాలని చెప్పడం దారుణమన్నారు. జరిమానాతో ఒక రోజంతా సమయం వృధా అవుతుందన్నారు. జగన్ ప్రభుత్వం రవాణా శాఖ అధికారుల ద్వారా ఏర్పాటు చేసిన సెన్సార్ సీసీ కెమెరాలతో పాటు జరిమానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్. మద్దిలేటి, కె.శ్రీనివాసులు, సాలు, హుస్సేన్, దేవరాజు, రామాంజి, భాస్కర్, సోము, సమీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

పిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న ఆటో కార్మికులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిటి నాయుడు

చంద్రబాబుకు బెయిల్ రాకతో సత్యమే గెలిచింది : బిటి నాయుడు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్ : స్కిల్ డెవలప్మెంట్‌లో అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన కేసుపై ఎపి అత్యున్నత న్యాయస్థానం పూర్తిస్థాయి బెయిల్ మంజూరు చేయడంతో సత్యమే మరొకసారి జయించి, వైసిపి కుట్ర ఓడిందని ఆ పార్టీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు తెలిపారు. మంగళవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోడుమూరు ఇన్చార్జ్ అకెపోగు ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వర రావు యాదవ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు కూడా వైసిపి దుష్ట చతుష్టయనం దుర్యోధన పాత్రదారి జగన్, శకుని పాత్రదారీ సజ్జల, కర్ణ పాత్రదారి ఐపిఎస్ సంజయ్, దుశ్శాసన పాత్రధారి అంబోతు అంబటి కలిసి వారిపై చేయని ఆరోపణలంటూ లేవన్నారు. సుమారు 10 వేల పేజీల వరకు తప్పుడు నివేధికలను కోర్టులకు ఇచ్చారని, ఇది చాలదన్నట్లు ప్రతిరోజు పత్రికలలో చంద్రబాబు గురించి ఆరోపణలు చేశారని తెలిపారు. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని కోర్టు తీర్పు తెలిపిం దన్నారు. ఈ దుష్ట చతుష్టయనాన్ని ప్రజాక్షేత్రంలో జయించేందుకు అర్జునుడుగా చంద్రబాబునాయుడు ఈ నెల 29వ తేదీ నుండి బయటకు రానున్నారని, ప్రజలు కూడా అలోచించాలన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో ప్రజలు తప్పక జగన్మోహన్ రెడ్డిని ఓడించి ఇంటికి పంపాలని, చంద్రబాబుకి అండగా నిలువాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు నంద్యాల నాగేంద్రకుమార్, కె.పరమేష్, సోమిశెట్టి నవీన్, అయ్యల బాబురాజ్, సత్రం రామక్రిష్ణుడు, డి. జేమ్స్, చంద్రకాంత్, షేక్షావలి, నాగమునీ, సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- వైసిపి రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ సజ్జల భార్గవ్ రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

రానున్న ఎన్నికల్లో మళ్లీ సిఎంగా జగనన్న గెలుపే లక్ష్యంగా పని చేయాలని వైసిపి రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ సజ్జల భార్గవ్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ.హఫీజ్ ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సూరజ్ గ్రాండ్ హోటల్‌లో కర్నూలు జిల్లా వైసిపి సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ సజ్జల భార్గవ్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రతి కార్యకర్త చురుకుగా ఉండాలన్నారు. జగనన్న సంక్షేమం, అభివృద్ధి పనులు ప్రజల్లో తెలిపే బాధ్యత మనందరిపై ఉందన్నారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ఆరోపణలను తిప్పి కొట్టాలన్నారు. జగనన్న గెలుపే లక్ష్యంగా సైనికుల్లా కృషి చేయాలన్నారు. 175 సీట్ల గెలుపే లక్ష్యంగా శ్రమించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు బివై రామయ్య, కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్, కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్, జిల్లా పరిషత్ చైర్మన్, గ్రంధాలయ చైర్మన్, వైసిపి నాయకులు రత్నాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, సిటీ కన్వీనర్, వార్డ్ కన్వీనర్లు పాల్గొన్నారు.

విశ్వసనీయతకు మారుపేరు కృష్ణకాంత్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

రియల్ ఎస్టేట్ రంగంలో విశ్వసనీయతకు మారుపేరుగా కష్ణకాంత్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ నిలిచి అనతికాలంలోనే కస్టమర్ల మన్ననలు, ఆదరాభిమానాలు పొందిందని మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణకాంత్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కస్టమర్ల అభిరుచుల మేరకు ఎన్నో విభిన్న ప్రాజెక్టులు ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసుకుంటూ అభివృద్ధి పథం వైపు విజయవంతంగా సాగుతుందని చెప్పారు. సొంతింటి కలకై పెట్టుబడి పెట్టే ప్రతి కస్టమర్లకు తమ సంస్థ ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తుందని తెలిపారు. తమ సంస్థ ద్వారా ఎంతో మంది కస్టమర్లకు ఆర్థిక బలాన్నిస్తూ అత్యంత అనువైన ప్రదేశంలో అందరికీ అందుబాటు ధరల్లో సొంతింటి కలలను సాకారం చేసేందుకు మౌనిక హోమ్స్ ద్వారా ప్రజల ముందుకు వస్తున్నామని తెలిపారు. ఇప్పటికే దాదాపు 20కి పైగా ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. ఎన్నో కుటుంబాలు ఆర్థిక లాభాలను అర్జిస్తూ సుఖవంతమైన జీవితం గడుపుతూ, తాము చేసే ప్రతి ప్రాజెక్టులో తమకు తోడుగా ప్రయాణిస్తున్న తమ విలువైన కస్టమర్లకు నాణ్యమైన, నమ్మకమైన, నిర్మాణాలను అందిస్తామని తెలిపారు. వెంచర్‌లో తమ ప్రత్యేకతలు 11 అడుగుల స్లాబ్ హైట, ఎంట్రన్స్ ఆర్చ్, సిసి రోడ్స్, జిమ్ అండ్ యోగా హాల్, సిసి కెమెరా పర్యవేక్షణ, వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, 24/7 సెక్యూరిటీ, కాంపౌండ్ వాల్, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ తదితర అద్భుతమైన సౌకర్యాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. వీటితోపాటు మరో మూడు ప్రాజెక్ట్స్ కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. టీచర్స్ కాలనీలో పద్మ రెసిడెన్సి అనే లగ్జరీ అపార్ట్మెంట్స్, వెంకాయపల్లి ఎల్లమ్మ దగ్గర సూదిరెడ్డిపల్లి రోడ్‌లో ఫార్చ్యూన్ హోమ్స్ అనే ఇండిపెండెంట్ హౌసెస్ కలవని, పుల్లారెడ్డి కాలేజ్ వెనకాల, నంద్యాల రోడ్డులో శ్రీ బిహెచ్‌కె అండ్ డూప్లెక్స్ విల్లాస్ గల కృష్ణకాంత్ టౌన్షిప్ ప్రాజెక్టు కలదని తెలిపారు.

డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాలను వైస్ ఛాన్సలర్ ఎ.ఆనందరావు మంగళవారం విడుదల చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 1332 మంది విద్యార్థులు హాజరు కాగా 1231 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

ఈ నెలాఖరుకల్లా టెన్త్ పరీక్ష ఫీజు చెల్లింపు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : 2024 మార్చిలో జరిగే టెన్త్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఈనెలాఖరు నాటికి ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వెంకట రంగారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు పరీక్షా ఫీజు చెల్లింపు రు.500 అపరాధ రుసుముతో డిసెంబర్14 వరకు అవకాశం ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఆదాయ ధృవీక పత్రాలను సమర్పిస్తే పరీక్ష ఫీజు మినహాయింపు ఉంటుందన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

డిసెంబర్ 15, 16, 17న కర్నూలు నగరంలో జరిగే అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రాముడు, వ్యకాస జిల్లా నాయకులు హనుమంతు, లక్ష్మీ నరసయ్య కోరారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో కరపత్రాలను ఆవిష్కరించారు. రైతులు, వ్యాపార వర్గాలు, రైతు శ్రేయోభిలాషులు సహకరించి సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. ఎఐకెఎస్ నాయకులు అబ్దుల్లా, రమేష్ సూరి, ఎస్ఎఫ్ఐ నాయకులు రంగప్ప, విజయ్ పాల్గొన్నారు.

మహిళల ఆదాయాభివృద్ధే ధ్యేయం

- ఎంపిపి లక్ష్మిదేవమ్మ

ప్రజాశక్తి - నందవరం

పెరటి కోళ్లను పంపిణీ చేస్తున్న ఎంపిపి, ఎపిఎం

మహిళల ఆదాయాభివృద్ధే ధ్యేయంగా డిఆర్‌డిఎ పథకాలు రూపొందిస్తోందని ఎంపిపి లక్ష్మిదేవమ్మ, డిఆర్‌డిఎ ఐకెపి ఎపిఎం వీరన్న తెలిపారు. మంగళవారం మండలంలోని ముగతి గ్రామంలో సర్పంచి విరుపాక్షి రెడ్డి ఆధ్వర్యంలో పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మానవాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మండలంలో 100 యూనిట్ల పెరటి కోళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. రక్తహీనత ఉన్న మహిళల ఆరోగ్య పరిరక్షణకు, మహిళలకు అదనపు జీవనోపాధిని కల్పిస్తూ ఆదాయ అభివృద్ధి చేయడమే ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఇఓఆర్‌డి ఈశ్వరయ్య స్వామి, ఇన్‌ఛార్జీ ఎంపిడిఓ కృష్ణమూర్తి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వెంకట రాముడు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కులను కాపాడాలి

- విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు నాగరాజు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

వికలాంగుల హక్కులను కాపాడాలని విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బీసీ.నాగరాజు కోరారు. వికలాంగుల హక్కులు, చట్టాలు, రాయితీ, రిజర్వేషన్ల సాధన కోసం డిసెంబర్ 8 నుంచి 11 వరకు 'వికలాంగుల హక్కుల పోరుబాట యాత్ర' నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం పట్టణంలోని వికలాంగుల సంక్షేమ కమ్యూనిటీ హాలు కార్యాలయం నుంచి 'ప్రచార రథం'ను చేపట్టారు. సామాజిక సేవా కార్యకర్త, మల్లెల గ్రూపు అధినేత ఆల్ఫ్రెడ్ రాజు జెండా ఊపి ప్రారంభించారు. నాగరాజు అధ్యక్షత వహించారు. ఆదోని డివిజన్ నుంచి ఎమ్మిగనూరు, గోనెగండ్ల, కోడుమూరు మీదుగా ప్రచార రథం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆల్ఫ్రెడ్ రాజు, నాగరాజు మాట్లాడారు. డిసెంబర్ 11న కర్నూలు కలెక్టరేట్‌కు చేరుకొని కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు చెప్పారు. విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీసీ.సోమన్న, జిల్లా మహిళా అధ్యక్షులు నాగశేషమ్మ, మహిళా నాయకులు జయలక్ష్మి, రాములమ్మ, విహెచ్‌పిఎస్ తాలూకా అధ్యక్షులు కె.రామాంజనేయులు, తాలూకా ప్రధాన కార్యదర్శి బి.పెద్దయ్య, టౌన్ అధ్యక్షులు రఘువీరా, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, గోనెగండ్ల మండల అధ్యక్షులు సుంకన్న, నందవరం మండల అధ్యక్షులు గుంటెప్ప, విహెచ్‌పిఎస్ సీనియర్ నాయకులు ఉరుకుందు, నాగరాజు, నరసింహులు, బసవరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సమస్యలతో స్వాగతం...

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

బ్యానర్ల ద్వారా సమస్యలను చూపుతున్న నాయకులు

మండలంలోని బల్లేకల్లు గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం'కు వచ్చిన ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డికి సిఐటియు, డివైఎఫ్ఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన బ్యానర్ పట్టుకుని స్వాగతం పలికారు. గ్రామంలో ప్రధానంగా తాగునీటి సమస్య ఉందని, సిసి రోడ్లు, డ్రెయినేజీలు లేక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోందని, మిద్దెలపై వెళ్లిన విద్యుత్ తీగలను తొలగించాలని, స్కూల్ పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని, గ్రామంలో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, శ్మశాన వాటికను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్ర అందజేశారు. సిఐటియు మండల నాయకులు వీరేష్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శ్రీకృష్ణ, నాయకులు ఉరుకుందు, చిన్న వీరేష్, రవి, తాయప్ప పాల్గొన్నారు.

తాగునీటి సంపునకు ప్రహరీ నిర్మించాలి

- సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న
- సంపు పరిశీలన

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలోని ఎంఐజి కాలనీలోని తాగునీటి సంపునకు పైకప్పు, ప్రహరీ నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, సీనియర్ నాయకులు ఈరన్న డిమాండ్ చేశారు. మంగళవారం ట్యాంకు దగ్గర ఉన్న సంపును సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సంపు పైభాగం సగం మరమ్మతులకు నోచుకోక ఓపెన్‌గా ఉందని తెలిపారు. చుట్టుపక్కల పిల్లలు ఆడుకుంటూ ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెద్దహరివాణం గ్రామంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు రక్షణ గోడ లేకపోవడంతో సోమవారం ఇద్దరు చిన్నారులు మృతి చెందారని గుర్తు చేశారు. ఇలాంటి సంఘటన పట్టణంలో జరగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు. ప్రధానంగా సంపు పైభాగం ఓపెన్‌గా ఉండడం వల్ల రాంజల దగ్గర ఫిల్టర్ చేసిన నీరు ఇక్కడికి చేరినప్పటికీ ఇందులో దుమ్ము, ధూళి, కోతులు, కుక్కలు, పందులు,

నీటి సంపును చూపుతున్న నాయకులు

పక్షులు లాంటివి సంపులో పడే అవకాశం ఉందన్నారు. ఈ నీటినే ట్యాంకుకు ఎక్కిస్తూ వార్డులకు సరఫరా చేస్తున్నారని తెలిపారు. ప్రజలు ఈ నీటిని తాగి రోగాలబారిన పడే అవకాశముందని చెప్పారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సంపునకు మరుమ్మతులు చేపట్టాలని కోరారు. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సిపిఎం పట్టణ నాయకులు తిప్పన్న పాల్గొన్నారు.

మరోసారి జగన్‌ను గెలిపించుకుందాం

- ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని సచివాలయం-14లో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై వైసిపి జెండాను, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజల ఖాతాకు నగదు అందించారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్ పాల్గొన్నారు. **దేవనకొండ** సచివాలయం-2లో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జునలు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం చాకలి వీధిలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఇఓఆర్‌డి సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు అబ్దుల్ రహీం, రిబిక, వైసిపి నాయకులు ప్రతాప్, యూసుఫ్ బాష, కబీర్, మద్దిలేటి, పెనుమాడ రామాంజనేయులు, చంద్రన్న, ప్రకాష్, పెద్దోడు పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలంలోని మాధవరం తండాలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డిలు వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వాలంటీర్లకు కిట్లు పంపిణీ చేశారు. **ఆదోని :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 98 శాతం నెరవేర్చామని మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, జెసిఎస్ కన్వీనర్ మధుసూదన్ శర్మ తెలిపారు. ఆదోనిలోని 21వ వార్డులో వార్డు కౌన్సిలర్ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదోనిలో ఎమ్మెల్యే సాయి ప్రసాద్

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

రెడ్డి మెడికల్ కళాశాల, జగనన్న కాలనీలో దాదాపు 9,090 పట్టాలు ఇచ్చి, వాటిలోనే ఇల్లు కట్టించే కార్యక్రమం కూడా చేపట్టారని తెలిపారు. పని చేసే నాయకుని గెలిపించుకుంటే మళ్లీ ఆదోని మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ అస్లాం బాష, రాష్ట్ర డైరెక్టర్ రాజేశ్వరి, ఎస్సీ సెల్ టౌన్ సెక్రటరీ తాయన్న, దుర్గప్ప, విశ్వనాథరావు, శ్రీనాథ్ రెడ్డి, రమేష్, గోపాల్, కుద్దూస్, తిక్కన్న, కటికె అన్ను, సచివాలయ ఉద్యోగులు ఈశ్వర్, వేణుగోపాల్, శ్రీమన్, రాజేశ్వరి, గాయత్రి ఉన్నారు. **కోసిగి** మండలంలోని వందగల్లు గ్రామ సచివాలయంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల జెసిఎస్ ఇన్‌ఛార్జీ పి.మురళీమోహన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును, వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం 'మా నమ్మకం నువ్వే జగన్' బ్యాగులను అందజేశారు. ఎంపిపి ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు, వైసిపి మండల అధ్యక్షులు బెట్టనగౌడ్, మహాంతేష్ స్వామి, సర్పంచి కోరవంజమ్మ, కాల్వ లక్ష్మయ్య, బుళ్లి నరసింహులు, ఎంపిటిసి మల్లికార్జున, నేలకోసిగి లక్ష్మన్న, తిమ్మయ్య, గోవిందరాజులు, రామయ్య, ఈరన్న, గోవిందు, ఎన్.నరసింహులు, యంకన్న, కిందింటి ఈరన్న, ఆర్.నరసింహులు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఆదోనిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ శాంత

కోసిగి : వందగల్లులో మాట్లాడుతున్న నాయకులు

మత్స్యకారులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

- సర్పంచి తెల్లబండ్ల భీమయ్య

ప్రజాశక్తి - మంత్రాలయం

మత్స్యకారులు విద్య, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో రాణించే దిశగా అడుగులు వేయాలని సర్పంచి తెల్లబండ్ల భీమయ్య సూచించారు. మంగళవారం జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా స్థానిక తుంగభద్ర నదీతీరంలో ఉన్న గంగమ్మ దేవి ఆలయంలో గంగాభవాని అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మత్స్యకారులు అన్ని రంగాల్లోనూ వెనుకబడి ఉన్నారని తెలిపారు. విశాఖపట్నంలోని సముద్ర తీరంలో సిలిండర్ పేలి మత్స్యకారుల పడవలు పూర్తిగా కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టాలని సూచించారని, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. చేపల వేటనే జీవనోపాధిగా ఉన్న మత్స్యకారులకు ఇలాంటి సంఘటన నష్టం చేకూర్చిందని చెప్పారు. ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. గంగపుత్రులు స్టీమర్ రాఘన్న, అంజినయ్య, చిన్న సుంకప్ప, బంగి భీమయ్య, లింగప్ప, పార రాఘవేంద్ర, గుండ్రాయి రాముడు, దేవన్న పాల్గొన్నారు.


మాట్లాడుతున్న భీమయ్య, మత్స్యకారులు

సమస్యలు తెలుసుకుంటున్న గుడిసె ఆది కృష్ణమ్మ

ఉద్యోగావకాశాల కల్పనలో వైసిపి విఫలం

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్రంలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో వైసిపి ప్రభుత్వం విఫలం చెందిందని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ విమర్శించారు. మంగళవారం ఆదోనిలోని ఇందిరానగర్ ఎస్సీ కాలనీలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు లేక వేరే రాష్ట్రాలకు తరలి పోవాల్సిన దుస్థితి ఉందన్నారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, మాజీ ఎంపిపి మురళీ, సాధిక్ వలీ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు జి.రామకృష్ణ, ఇంద్రానగర్ వీరేష్, రాఘవరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, పెద్దతుంబలం నరసింహులు, నాగేంద్ర, పరమేష్, సురేష్, భరత్ కుమార్ పాల్గొన్నారు.

ఇద్దరు ఉపాధ్యాయులు సస్పెన్షన్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పెద్దహరివాణం మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, మనోహర్‌లను సస్పెన్షన్ చేసినట్లు డిఇఒ వెంకట రంగారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు సమీపంలోని ఎస్ఎస్ ట్యాంకులో కాలు జారి పడి మృతి చెందిన విషయం తెలిసిందే. పాఠశాల జరిగే సమయంలో ఈ సంఘటన జరిగినందున ఉపాధ్యాయుల నిర్లక్ష్యం, తదితర కారణాల వల్ల ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు మనోహర్‌ను సస్పెన్షన్ చేసినట్లు పేర్కొన్నారు.

పేదలకు అండ.. వైఎస్ఆర్ బీమా

ప్రజాశక్తి - నందవరం

వైఎస్ఆర్ బీమా పథకం పేదలకు అండగా నిలుస్తోందని వైసిపి బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు, ముగతి సర్పంచి ముగతి విరుపాక్షిరెడ్డి తెలిపారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన నబీ రసూల్ కుటుంబానికి మంగళవారం మండలంలోని ముగతి గ్రామ సచివాలయంలో వైఎస్ఆర్ బీమా కింద తక్షణ సహాయం రూ.10 వేలను అందజేశారు. తహశీల్దార్ నిత్యానంద రాజు, ఇఓఆర్‌డి ఈశ్వరయ్య, ఎంఇఓ రంగనాథ్‌తో కలిసి నామినీగా ఉన్న మృతుని భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నబీరసూల్ కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షలను బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందన్నారు. విఆర్ఓ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగరాజు, వైసిపి నాయకులు తారక రాముడు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేస్తున్న విరుపాక్షిరెడ్డి

కుట్రల ముందు న్యాయమే గెలిచింది

- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి
- బాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంపై హర్షం

ప్రజాశక్తి - మంత్రాలయం

టిటిడి న్యాయం ముందు వైసిపి కుట్రలు సాగలేదని, చివరకు న్యాయమే గెలిచిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక పంకజా ప్యారడైజ్ లాడ్జీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సాగునీటి ప్రాజెక్టులు, మద్యం కుంభకోణం, ఇసుక దందాలపై చంద్రబాబు పోరాటం ప్రారంభించారని,

సమావేశంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తప్పుడు కేసులు బనాయించి జైలులో నిర్బంధించారని తెలిపారు. ఎన్ని కుట్రలు పన్నినా న్యాయవ్యవస్థలో చివరికి నిజమే నిలుస్తుందని, న్యాయమే గెలుస్తుందని స్పష్టం చేశారు. త్వరలో మళ్లీ టిడిపి నాయకులు నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభిస్తారని పేర్కొన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, నాయకులు అశోక్ రెడ్డి, విజయ రామిరెడ్డి, వట్టెప్ప గారి నరసింహులు, ఈరన్న, నాగరాజు పాల్గొన్నారు.

నిర్మాణాన్ని పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

డ్రెయినేజీ కల్వర్టు పరిశీలన

ప్రజాశక్తి- దేవనకొండ

దేవనకొండ ప్రాథమిక పాఠశాల మెయిన్ సమీపంలో నిర్మిస్తున్న డ్రెయినేజీ కల్వర్టు పనులను జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనేక ఏళ్లుగా అధ్వానంగా ఉన్న డ్రెయినేజీ కాలువతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. 'గడపగడపకు మన ప్రభుత్వం' ద్వారా 2 సచివాలయాలకు మంజూరైన రూ.40 లక్షల ద్వారా డ్రెయినేజీ, సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. ఈ డ్రెయినేజీ నిర్మాణం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారన్నారు. వైసిపి మండల కోకన్వీనర్ కబీర్, నాయకులు మద్దిలేటి, పెనుమాడ రామాంజనేయులు, ప్రతాప్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప

- పట్టణ నూతన కమిటీ ఎన్నిక

ఫోటో: పట్టణ నూతన కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు విఫలం చెందారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, పట్టణ కార్యదర్శి విజయ్ విమర్శించారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు)లో ఎస్ఎఫ్ఐ పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి విజయ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రెండేళ్లు కావస్తున్నా జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు ఇవ్వడం లేదని తెలిపారు. ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయకుంటే విద్యార్థులు ఎలా చదువుతారని ప్రశ్నించారు. జూనియర్ కళాశాలలో కూర్చోవడానికి సరైన బెంచులు, క్లాస్ రూముల్లో ఫ్యాన్లు, తాగునీరు, టాయిలెట్లు కూడా లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. అనంతరం 13 మందితో పట్టణ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా వీరేంద్ర, విజయ్, ఉపాధ్యక్షులు ప్రమోద్, అగ్గి రాముడు, రవి, సహాయ కార్యదర్శులుగా ఆనంద్, హుసేని,

డిసెంబర్ 20 వరకు సాగునీరివ్వాలి

- తెలుగు రైతు జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబా

ప్రజాశక్తి - ఆదోని/కౌతాళం

ఎల్ఎల్‌సి డిసెంబర్ 20 వరకు సాగునీరివ్వాలని తెలుగు రైతు జిల్లా అధికార ప్రతినిధి, ఎల్ఎల్‌సి నీటి వాటా పరిరక్షణ కమిటీ సభ్యులు సాయిబాబా కోరారు. మంగళవారం కర్ణాటక రాష్ట్రంలోని హోస్పేట్ పట్టణంలో ఉన్న తుంగభద్ర డ్యాం బోర్డు కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తుంగభద్ర డ్యాం నుంచి జిల్లాలోని పశ్చిమ ప్రాంతం రైతులకు ఎల్ఎల్‌సి ద్వారా రావాల్సిన 3.5 టిఎంసిల నీటి వాటాను డిసెంబర్ 20 వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తుంగభద్ర దిగువ కాలువను ఆధారంగా చేసుకుని జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన ఆలూరు, ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో లక్షలాది ఎకరాల్లో వరి, మిరప, పత్తితో పాటు ఇతర పంటలను రైతులు సాగు చేశారని తెలిపారు. ఈనెల చివరికి సాగునీటి సరఫరాను నిలిపి వేస్తే రైతులకు పెట్టుబడులు కూడా దక్కవని, పూర్తిగా నష్టపోతారని చెప్పారు. తుంగభద్ర దిగువ కాలువ కింద రైతులు ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలను కాపాడుకోవడానికి నీరివ్వాలని సూచించారు. ప్రస్తుతం ఆంధ్రా సరిహద్దులో 650 క్యూసెక్కులకు గాను కేవలం 450 క్యూసెక్కులు మాత్రమే నీరు వస్తున్నాయని ఆందోళన రక్తం చేశారు. తుంగభద్ర డ్యామ్ ఆధారంగా ఉన్న కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు కెనాల్, బోర్డు పరిధిలోని అన్ని కాలువలకు సాగునీరందించి దిగువ కాలువకు మాత్రమే నీరు బంద్ చేస్తామని చెప్పడం తగదన్నారు. డ్యాంలో ఎల్ఎల్‌సి వాటా సాధనకు రాష్ట్ర ప్రభుత్వం, పాలకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి పూర్తిస్థాయిలో తుంగభద్ర దిగువ కాలువకు రావాల్సిన 3.5 నీటి వాటాను పూర్తిస్థాయిలో సాధించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని కోరారు. జిల్లాకు చెందిన అధికారులు, పాలకులు బోర్డు అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.

వినతిపత్రం ఇస్తున్న సాయిబాబా

39 సెంట్లు మాత్రమే అమ్మాను...

- స్థల యజమాని ముకుంద

ప్రజాశక్తి - ఆదోని

వివరాలు వెల్లడిస్తున్న ముకుంద

తన అవసరాల నిమిత్తం 39 సెంట్లు మాత్రమే అమ్మానని, 11 సెంట్లు అలాగే ఉంచుకున్నానని స్థల యజమాని ముకుంద తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆదోని శివారులో మండిగిరి పంచాయతీకి చెందిన సర్వే నెంబర్ 455/2ఎలో తమ బావలు నరసప్ప, వీరభద్రప్ప, శరణప్పకు ఒక ఎకరా 45 సెంట్ల భూమి ఉందని తెలిపారు. ఈ భూమిని వారు ముగ్గురు పంచుకున్నారని, తర్వాత 50 సెంట్లు తమ బావ వీరభద్రప్ప వద్ద తాను కొనుగోలు చేశానని చెప్పారు. వీరభద్రప్ప మరణించిన తర్వాత తన భార్య పద్మావతి పేరుపై 50 సెంట్లు రిజిస్టర్ చేయించుకున్నానని తెలిపారు. తన అవసరాల నిమిత్తం సుబ్బారెడ్డికి 39 సెంట్లు అమ్ముకున్నానని, మిగతా 11 సెంట్లు అలాగే ఉంచుకున్నానని చెప్పారు. తమ బావకు బైపాస్ కాంపెన్సేషన్ డబ్బులు 2009లోనే అవార్డు అయిందని తెలిపారు. కొనుగోలు చేసిన సుబ్బారెడ్డి మాట్లాడుతూ... ముకుంద భార్య పద్మావతి వద్ద తాను కేవలం 39 సెంట్లు మాత్రమే కొనుగోలు చేశానని తెలిపారు. పద్మావతి, లోకేష్ కుటుంబ సభ్యుల గొడవల్లో తమను లాగుతున్నారని చెప్పారు. తమపై లేనిపోని నిందలు వేస్తే సహించే ప్రసక్తి లేదని, పరువు నష్టం దావా వేయడానికి కూడా వెనకాడనని సుబ్బారెడ్డి వెల్లడించారు.

ఒక్క సారి అధికారం ఇవ్వండి

- తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

టిడిపికి ఒక్కసారి అధికారం ఇచ్చి చూడాలని తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి కోరారు. మంగళవారం మంత్రాలయంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమమే కాదు.. అందరి సంక్షేమ బాధ్యత చంద్రబాబు తీసుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పరిపాలనలో విఫలమైందని, రైతులకు న్యాయం జరగాలంటే టిడిపితోనే సాధ్యమని చెప్పారు. ఇంటింటికీ తిరుగుతూ టిడిపి అధికారంలోకి వస్తే ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాల గురించి వివరించారు. తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి పన్నగ నాగశయన స్వామి, టిడిపి సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, ఏబు, ఎంపిటిసి వెంకటేశులు, వట్టేప్ప గారి నరసింహులు, శివ, చెన్నకేశవులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న దివాకర్ రెడ్డి

కనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- హాలహర్వి మాజీ ఎంపిపి బసప్ప

ప్రజాశక్తి-ఆలూరు

భక్త కనకదాసు జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని హాలహర్వి మాజీ ఎంపిపి బసప్ప, కమ్మరచేడు మాజీ సర్పంచి దేవేంద్రప్ప కోరారు. మంగళవారం ఆలూరులోని మాదాసి, మాదారి కురువ సంఘం కార్యాలయంలో కనకశ్రీ యూత్ సభ్యులు, మాదాసి, మాదారి కురువల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. హాలహర్వి మాజీ ఎంపిపి బసప్ప, కమ్మరచేడు మాజీ సర్పంచి దేవేంద్రప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి మల్లయ్య, సంగల గిరి, నాయకులు ఎండి.హళ్లి సర్పంచి సుధాకర్, ఎస్‌కె.గిరి మాట్లాడారు. ఈనెల 30న జరిగే కనకదాసు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. జయంతిని ప్రభుత్వం నిర్వహించే విధంగా శాశ్వత జిఒ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు రంగన్న, ఉల్లప్ప, మరిమల్ల, పెద్దహోతూరు లక్ష్మన్న, కెకెడి, తంగరడోన నరేష్, పంపన్న, చంద్ర, కనక శ్రీ యూత్ నాయకులు టీచర్ శ్రీనివాసులు, రవి స్వామి, సిద్ధ, లింగయ్య, పరమేష్, సుధాకర్, సోమశేఖర్, నరెగలప్ప, గాది, బసవరాజు, చాగప్ప, గాదిలింగప్ప, వీరేష్ పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న నాయకులు

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

- మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలీ

ప్రజాశక్తి - చిప్పగిరి

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని, వెనుకబడిన రాష్ట్రాభివృద్ధిని చంద్రబాబు పరుగులు పెట్టిస్తారని మాజీ జడ్‌పిటిసి ఏరూరు మీనాక్షి నాయుడు, టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలీ తెలిపారు. మంగళవారం మండలంలోని నేమకల్లు గ్రామంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. టిడిపి మేనిఫెస్టో, కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో తీసుకెళ్లి ఎండగడతామని తెలిపారు. మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల గ్రామాల్లో కరువు తాండవిస్తోందని తెలిపారు. ఇక్కడ జీవనం కొనసాగించలేక గుంటూరు, విజయవాడ, తెలంగాణ జిల్లాలకు వలస వెళ్తున్నారని చెప్పారు. నివారణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు, టిడిపి యువ నాయకులు సోమశేఖర్ నాయుడు, ఏరూరు రామచంద్ర, రామాంజిని, హరినాథ్, నగరడోన రంగస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోను వివరిస్తున్న మీనాక్షి నాయుడు, షేక్షావలీ

పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించాలి

- దస్తావేజు లేఖరుల నిరసన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0ను రద్దు చేసి పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించాలని దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు భీమిరెడ్డి, వెంకటేష్, సత్యనారాయణ, ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు లేఖరులు నిరసన చేపట్టారు. ఎమ్మిగనూరు సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రైమ్ 2.0 అసలైన రిజిస్ట్రేషన్ పత్రాలు రావన్నారు. కొత్త విధానం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ విధానం వల్ల ఎన్నో ఏళ్లగా జీవిస్తున్న దస్తావేజు లేఖరులు రోడ్డున పడతారని చెప్పారు. దస్తావేజు లేఖరులు విజయ్ ప్రసాద్, చాంద్ పీరా, రంగస్వామి, మల్లి, నరేంద్ర, సోమేష్, రవిరెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF II PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KURNOOL
E.P.NO.291/2019 O.S.NO.87/2018

L.E.Murali Goud
S/o narayana goud
Veldurthi (Village) & (Mandal). ...DHr

Vs

అనకాల భారతి
భర్త అనకాల గిడ్డయ్య,
ఇంటి నెంబర్ 15-12, అనకాల వీధి,
వెల్దుర్తి గ్రామము మరియు మండలము
కర్నూలు జిల్లా. ..JDr

Notice U/o 21 R34 /CPL

పై దావా అమలు నందు డిక్రీ హోల్డరు రిజిష్టర్ పత్రం కోరి అమలు దావా వేసినాడు. నీవు గ్రామమందు ఉన్న కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోనక తప్పించుకు తిరుగుతున్నందున ఈ నోటీసు 28-12-2023వ తేదీన పైకోర్టు నందు ఉదయం 10:30 గంటలకు నీవు కానీ నీ తరపున వకీలు ద్వారా హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవచ్చును. లేనంతట నీ పరోక్షమందు తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా 28-12-2023

ఇట్లు
ఎం. గోపాల్ రెడ్డి,
అడ్వకేట్, డోన్
జి. నాగ రమేష్,
అడ్వకేట్, కర్నూలు
సెల్ : 9440557898

మాట్లాడుతున్న అదనపు కమిషనర్

పారదర్శకతతో ఓటర్ల తుది జాబితా

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఓటర్ల జాబితా పూర్తి పారదర్శకతతో సవరణ చేస్తున్నామని, మరొక్కసారి తనిఖీ చేసి తుది జాబితా రూపొందిస్తామని నగర పాలక అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ తెలిపారు. మంగళవారం నగర పాలక అదనపు కమిషనర్ తన ఛాంబర్లో గుర్తింపు పొందిన అన్ని పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024పై సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఓటర్ల తుది జాబితా తయారీ, ధృవీకరణకు ముందే మరొక్కసారి మరణాలు, నియోజకవర్గం మార్పు, పోలింగ్ బూత్ మార్పు వంటి అంశాలను తనిఖీ చేయించాలని పార్టీల ప్రతినిధులు కోరారు. దీనిపై అదనపు కమిషనర్ స్పందిస్తూ పారదర్శకతతోనే ఓటర్ల జాబితా సవరణ చేస్తున్నామని తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి

- నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆ పార్టీ కర్నూలు నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్ ప్రజలను కోరారు. మంగళవారం కర్నూలు నగరంలోని 43వ వార్డులోని ఇందిరాగాంధీ నగర్లో నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో 'తెలుగుదేశం పిలుస్తోంది-నగరమా మేలుకో' కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నేతలు, కార్యకర్తలు వార్డులోని ఇంటింటికీ వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కర్నూల్లో టిజి భరత్ ఎమ్మెల్యే అయితే వార్డుల సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. నాగరాజు యాదవ్ మాట్లాడుతూ ఒక్కసారి టిజి భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మహిళల స్వయం ఉపాధికి ఆయన కృషి చేస్తారని చెప్పారు. స్థానికంగా పరిశ్రమలు తెచ్చి యువతకు ఎంతో మంచి చేస్తారన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలు గమనించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్ రెడ్డి, ఏసన్న, రవి, నాగేశ్వరరావు, అశోక్, వెంకటేష్, రాము, వెంకటేశ్వర్లు, అంజి, భాస్కర్, సాంబ, కార్తీక్, ఈశ్వరయ్య, మహిళా నాయకురాళ్లు భాగ్యమ్మ, సువేద, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

43వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్ తదితరులు

మహాధర్నాను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

దేశవ్యాప్త కార్మిక, ఉద్యోగ, రైతు సంఘాల పిలుపుమేరకు విజయవాడలో ఈ నెల 27, 28వ తేదీల్లో జరిగే కార్మిక, రైతు మహాధర్నాకు జిల్లా నుంచి వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అంజిబాబు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి.నిర్మల కార్మికులకు పిలుపునిచ్చారు. మహా ధర్నా కార్యక్రమం విజయవంతం కోరుతూ సిఐటియు న్యూ సిటీ కార్యదర్శి వర్గ సమావేశం మంగళవారం స్థానిక కార్మిక కర్షక భవన్‌లోని సిఐటియు కార్యాలయంలో న్యూ సిటీ అధ్యక్షులు నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు, రైతులకు, ప్రజలకు, దేశానికి వ్యతిరేకమైన, వినాశకర కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఇలాంటి ప్రభుత్వాలను అధికారంలోంచి దింపడమే కార్మిక రైతు ఉద్దేశ్యమన్నారు. గతంలో రైతు వ్యతిరేక విధానాలు తీసుకువచ్చిన మోడీపై లక్షలాదిగా రైతులు పోరాడి విజయం సాధించారని,రైతు పోరాటాలకు తలవంచిన మోడీ ప్రభుత్వం రైతులకు క్షమాపణలు చెప్పడం ఇది రైతుల విజయమన్నారు. రైతులకు నష్టం కలిగించే రైతు వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం ఎలా తీసుకువచ్చిందో కార్మిక వర్గానికి నష్టదాయకమైన నాలుగు రెబల్ కోడ్లను అలాగే తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని అన్నారు. ఈ నెల 27, 28న జింఖానా గ్రౌండ్ విజయవాడలో జరుగు కార్మిక రైతు మహా ధర్నాకు వేలాదిగా కార్మికులు, రైతులు తరలి రావాలని కోరారు. సమావేశంలో సిఐటియు న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ సాయి బాబా, ఉపాధ్యక్షులు టి.రాముడు, కె.సుధాకరప్ప, జి.ఏసు, వెంకటేశ్వర్లు, కార్యదర్శులు కె.ప్రభాకర్, బి.రాధాకృష్ణ, ఎస్.మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎండి.అంజిబాబు

రైల్వే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 23న ధర్నా : సిఐటియు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

దేశవ్యాప్తంగా రైల్వేలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 23న అన్ని రైల్వే స్టేషన్ల ముందు జరుగు నిరసన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. కర్నూలు నుండి విజయవాడకు ప్రతిరోజు రైలు నడపాలని, రైల్వే వ్యాగిన్ వర్క్ షాప్‌ను వెంటనే పూర్తి చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ కర్నూలు రైల్వే స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉండే 150 రైల్వే స్టేషన్లను ప్రైవేటీకరించడానికి ప్రయత్నం చేస్తుందని, 400 రైళ్లు ఇప్పటికే రద్దు చేసిందని పేర్కొన్నారు. ప్యాసింజర్ రైలు చాలా వరకు రద్దు అయ్యాయని తెలిపారు. ఆదాని, అంబానీ లాంటి వాళ్లకు రైల్వే రంగాన్ని అప్పగించడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర విడిపోయిన తర్వాత కర్నూలు నుండి విజయవాడకు అవసరాలు పడుతున్నాయని, కానీ అవసరాలకు అనుగుణంగా రైళ్లు లేవన్నారు. కర్నూలు-విజయవాడ మధ్య రైలు నడపాలని కోరారు. కర్నూలు నుండి నడుస్తున్న వారాంతపు రైలు మచిలీపట్నం కూడా రద్దయిందని, దాన్ని వెంటనే పునరుద్ధరణ చేయాలని కోరారు. రైల్వేను ప్రైవేటీకరించడానికి వ్యతిరేకంగా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సంక్షేమం, అభివృద్ధికి చిరునామా జగనన్న : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలుస్తారని కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ అన్నారు. మంగళవారం కర్నూలు మండలం పడిదెంపాడు గ్రామ సచివాలయంలో ఎమ్మెల్యే అధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగనన్న', 'ఏపికి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైసీపీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. గ్రామ సచివాలయం పరిధిలోని ప్రజలు సీఎం జగనన్న నవరత్నాలలో భాగంగా ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాలపై బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మహబూబ్ భాషా, జెడ్పీటీసీ సంధ్య ప్రసన్న కుమార్, మండల ఎంపీపీ వాసు వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ నేహెమ్య, గ్రామ సర్పంచ్ మాధురి, సింగిల్ విండో చైర్మన్ శేసిరెడ్డి, విద్యాసాగర్, వెంకటేశ్వర్లు, మజీద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే

డిసెంబర్ 3 న కురువల కార్తీక వనభోజనం

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

డిసెంబర్ 3న జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో కురువల కార్తీక వనభోజనం నిర్వహిస్తున్నామని జిల్లా గౌరవ అధ్యక్షులు కే.కిష్టన్న, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి పత్తికొండ శ్రీనివాసులు, ఎంకే.రంగస్వామి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్నలు తెలిపారు. మంగళవారం నగరంలోని కురువ సంఘం కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు మాట్లాడారు. కురువ సంఘం ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కార్తీకవనభోజనాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. డిసెంబర్ 3న జరిగే కార్తీక వనభోజన కార్యక్రమం పెద్దపాడు రోడ్‌లోని మోడల్ స్కూల్ పక్కన బీరలింగేశ్వర స్వామి గుడి ఆవరణంలో ఏర్పాటు చేశామని, జిల్లాలోని వివిధ మండలాల నుండి కమిటీ సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, ఎంపిటిసిలు, కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు, కరువలు కుటుంబ సమేతంగా హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా చిన్నారులకు ,మహిళలకు ఆటల పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం వనభోజనం నకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బిల్డర్ వెంకటేశ్వర్లు, పెద్దపాడు ధనుంజయ, కోశాధికారి కెసి.నాగన్న, సహాయ కార్యదర్శులు బిసి.తిరుపాల్, దేవేంద్ర, నగర అధ్యక్ష, కార్యదర్శి తవుడు శ్రీనివాసులు, బి.రామకృష్ణ, రాజు, బిల్డర్ శ్రీరాములు, నాగయ్య, పెద్దపాడు పుల్లన్న, హరిదాసు, దివాకర్, చిన్న రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్‌కు ఎమ్మెల్యే సన్మానం

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

నగరంలోని సూరజ్ గ్రాండ్‌లో జరిగిన కర్నూలు జిల్లా సోషల్ మీడియా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వైసిపి రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ సజ్జల భార్గవ్ రెడ్డిని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఆధ్వర్యంలో ఆయన తన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. సజ్జల భార్గవ్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు, కర్నూలు జెసిఎస్ క్లస్టర్ టు కోఆర్డినేటర్ కేదార్నాథ్, సోషల్ మీడియా కన్వీనర్లు వసంత్ కుమార్, ఆదిశేషు, కన్వీనర్లు శ్రీపతి, శంకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

టివి-9 కాలనీలో కార్డన్ సెర్చ్

- నాటుసారాపై విస్తృత దాడులు

- అనుమానాస్పద వ్యక్తుల ఇళ్ళల్లో సోదాలు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

కర్నూలు నగర శివారులోని టివి-9 కాలనీలో మంగళవారం తెల్లవారు జామున జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్‌పి విజయశేఖర్ సమక్షంలో కర్నూలు తాలుకా సిఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో కర్నూలు సబ్ డివిజన్ పోలీసులు బందాలుగా ఏర్పడి కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ దాడులలో ఇద్దరిని అరెస్ట్ చేసి, సరైన ధృవ పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు, 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. 600 లీటర్ల నాటు సారా ఊటను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా కర్నూలు పట్టణ డిఎస్‌పి విజయ శేఖర్, ట్రైనీ డిఎస్‌పి భావన మాట్లాడుతూ నాటుసారా తయారీ దారుల పై నిరంతర నిఘా ఉంచుతామన్నారు. ఈ దాడులు మరింత ముమ్మరం చేస్తామన్నారు. నాటుసారా తయారీ, విక్రయం దారులు నాటుసారా జోలికి పోకూడదన్నారు. ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రౌడీ మూకలు, అల్లరి మూకలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ దిశ పిఎస్ సిఐ కళా వెంకట రమణ, కర్నూల్ రూరల్ సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఆరుగురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కార్డెన్ సెర్చ్‌లో పాల్గొన్న పోలీస్ అధికారులు

ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న నాయకులు

సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ.హాఫీజ్ ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 48వ వార్డ్ రోజా వీధి 123వ సచివాలయం పరిధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడుతు సంక్షేమ పాలన, అభివృద్ధి పాలన గురించి వివరించారు. వీధి సమస్యల గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు చెప్పి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 48వ వార్డ్ కార్పొరేటర్ మల్లికా బేగం, సిహెచ్ మద్దయ్య, ఖాలీద్, వక్ఫ్ బోర్డు మెంబర్ సయ్యద్ దాదా బాషా, స్టేట్ మహిళా సెక్రటరీ సఫియా ఖాతున్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యసహకార సంఘం అధ్యక్షులుగా బెస్త శ్రీనివాసులు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామ మత్స్య సహకార సంఘం అధ్యక్షులుగా బెస్త శ్రీనివాసులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉలింద కొండ మత్స్య సహకార సంఘానికి నిర్వహించిన ఎన్నికలకు ఎన్నికల అధికారిగా మల్లికార్జున అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మత్స్య సహకార సంఘం సభ్యులు హాజరై బెస్త శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు బెస్త శ్రీనివాసులు మాట్లాడుతూ దాదాపు 1997 నుండి ఈ రోజు వరకు తాను చేసిన సేవలకు గుర్తింపుగా ఆరుసార్లు ఎటువంటి పోటీ లేకుండా తనమీద నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ మత్స్యకారుల సంఘం ఉమ్మడి జిల్లాల కో ఆర్డినేటర్ బెస్త నాగశేషులు, కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షులు మదన్ గోపాల్, గ్యాస్ శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

- ప్రజా పరిరక్షణ సమితి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

భూ హక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేసి, రైతులను, సామాన్య ప్రజలను ఆదుకోవాలని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు కె.బలరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భూ హక్కు చట్టాన్ని ధనవంతుల కోసం చేశారు తప్పా, సామాన్య ప్రజలకు, రైతులకు ఏలాంటి ఉపయోగం లేదన్నారు. రైతులు భూ హక్కు చట్టాన్ని, ట్రిబ్యునల్ తీర్పులో ఏక పక్షంగా వుంటాయి తప్పా, రైతులకు న్యాయం జరగదన్నారు. భూ హక్కు చట్టాన్ని, తహాశీల్దార్ కార్యాలయం, ట్రిబ్యునల్ కోర్టు నుంచి తొలగించి, న్యాయ వ్యవస్థ ద్వారా మాత్రమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సమితి నాయకులు డేవిడ్, పద్మానంద యోగి, డైమండ్ అబ్దుల్ సలాం, పురుషోత్తమ, దాస్, రవి ప్రసాద్, శ్రీరాములు, పురుషోత్తమ, కవి భైరవ, నరసింహ, సూరి, శివమణి , నరసింహ రెడ్డి, కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో కొనసాగుతున్న వైసిపి అరాచక పాలనకు రాబోయే ఎన్నికలలో బుద్ధి చెప్పాలని టిడిపి పాణ్యం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామం బైరెడ్డి కాలనీలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు మాజీ ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవిండ్ రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, నన్నూరు గ్రామ నాయకులు విశ్వేశ్వర రెడ్డి, విజయుడు, మైనారిటీ నాయకులు ఖాజమియ, వార్డ్ మెంబర్ సర్దార్ బెగ్,షేరు, జాకీర్ హుస్సేన్, షఫీ, వెంకట నాయుడు, శేఖర్, చంద్ర శేఖర్‌రెడ్డి, మోహన్, వడ్ల బాషా, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, జనసేన సైనికులు సాయి, వేణు,కనమడకల మాజీ సర్పంచి సుధాకరయ్యా, లక్ష్మీకాంత రెడ్డి, లొద్దిపల్లె గిడ్డయ్య, లక్ష్మీపురం శేఖర్ కళ్యాణ్, బొల్లారం రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **సి బెళగల్ :** యనగండ్లలో కోడుమూరు ఇంచార్జి ప్రభాకర్, టీడీపీ మండల కన్వీనర్ గోవింద్ గౌడ్‌లు కార్యకర్తలతో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం చేపట్టారు. ఇందులో గడపగడపకు వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే బీసీలకు రక్షణ చట్టం, తల్లికి వందనం పేరుతో ఏటా రూ. 15 వేలు, ఆడబిడ్డ నిధి కింద ఏటా ప్రతి స్త్రీకి నెలకు రూ. 1500, మూడు ఉచిత సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఏటా రూ. 20 వేలు సాయం, యువతకు ఉపాధి, నిరుద్యోగులకు రూ.3 వేలు భృతి, మంచి నీరు ఇలా పథకాలను అందిస్తుందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత

సి.బెళగల్ : మేనిఫెస్టో బాండ్లను అందజేస్తున్న నాయకులు

నేటి నుండి క్రీస్తు సువార్త మహాసభలు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూల్ నగరంలోని ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో బుధ, గురు, శుక్ర వారాల్లో మూడు రోజులపాటు క్రీస్తు సువార్త మహాసభలు నిర్వహిస్తున్నట్లు కాలేజ్ ఆఫ్ బైబిల్ టెక్నాలజీ ప్రిన్సిపల్స్ రాజేష్, దాసు, విజయ్ ,శ్రీనివాసులు, రమేష్‌లు వెల్లడించారు. మంగళవారం నగరంలోని స్థానిక ధర్మపేట కమ్యూనిటీ హాల్లో మహాసభల గోడపత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ మహాసభల్లో కర్నూల్ నగరంలోని ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. మనిషి సన్మార్గంలో నడిచేందుకు ఈ మహాసభలు ఎంతో ఉపయోగపడతాయని వారు వెల్లడించారు. విశాఖపట్నంకు చెందిన జయశాలి, పిడి సుందర్రావు కుమారుడు ప్రసన్న, బాబు, సంతోష్ కుమార్ ముఖ్య ప్రసంగికులుగా పాల్గొంటారన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

విద్యార్థుల ఫీజులు రద్దు చేయాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఖండ, మహేంద్ర బాబు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్‌ను వారు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కరువు కటాకలతో అల్లాడుతుంటే ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యం మాత్రం విద్యార్థులను ఫీజులు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు తీసుంటామని హుకుం జారీ చేస్తున్నారని అన్నారు. జిల్లాలో వర్షాలు లేక, పంటలు పండక, ప్రజలకు ఉపాధి లేక వలస వెళ్తూ చదువుతున్న విద్యార్థులను వారి వెంటపెట్టుకొని వెళ్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వలసలను నివారించడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వలస బాధిత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర నాయకులు శేఖర్, వినయ్, సోని, సిద్దు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చివరి వరకు సాగు నీరివ్వాలి

- కలెక్టర్‌కు బొజ్జమ్మ దంపతుల వినతి

ప్రజాశక్తి -దేవనకొండ

ఈఏడాది రబీ సీజన్‌లో హంద్రీనీవా కాలువల కింద రైతులు సాగు చేసిన పంటలకు చివరి వరకు సాగు నీరు అందించాలని వైసిపి జిల్లా మహిళ అధ్యక్షులు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు కోరారు. మంగళవారం కర్నూలు కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ సృజనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో పంటల దిగుబడులు లేక రైతులు పూర్తిగా నష్టపోయారని తెలిపారు. పంటల పెట్టుబడుల కోసం చేసిన అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ప్రస్తుతం హంద్రీనీవా నీటిపై ఆధారపడి చాలా మంది రైతులు పంటలు సాగు చేసుకున్నారని తెలిపారు. హంద్రీనీవా నీరు సరఫరా నవంబర్ చివరి నాటికి బంద్ చేస్తారని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారని అన్నారు. రైతుల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పంటల దిగుబడి వచ్చే వరకు హంద్రీనీవా నీటిని విడుదల చేయాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ... ఇరిగేషన్ అధికారులను సంప్రదించి రైతులకు సాగు నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన బొజ్జమ్మ దంపతులు

టిడ్కో ఇళ్లు ఉచితంగా ఇవ్వాలి

- మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్

ప్రజాశక్తి - ఆదోని

ఎలాంటి రుణమూ లేకుండా టిడ్కో ఇళ్లను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎన్.ప్రకాష్ జైన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోనిలోని కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. టిడ్కో ఇళ్ల కోసం లబ్ధిదారుల నుంచి రూ.500 నుంచి రూ.లక్ష వరకు తీసుకున్నారన్నారు. ఎలాంటి అప్పు కూడా కట్టాల్సిన అవసరం లేదని లబ్ధిదారులను నమ్మించి ఒక రూపాయితో లబ్ధిదారుల పేరుపై రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. పత్రాలు ఇవ్వకుండా లబ్ధిదారులకు తెలియకుండా హౌసింగ్ బోర్డు, వైసిపి ప్రభుత్వం వివిధ బ్యాంకులో లబ్ధిదారుల పేరు మీద రుణాలు తీసుకున్నారని విమర్శించారు. రుణాలపై జగన్ ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేయాలన్నారు. ప్రధాన మంత్రి పేదలకు ఇల్లు ఇవ్వాలని ప్రతి ఇంటికీ రూ.1.50 లక్షల చొప్పున ఉచితంగా ఇచ్చిందన్నారు. తీసుకున్న రుణం ఎవరూ కట్టాలనే దానిపై ప్రభుత్వంపై సిబిఐ విచారణ చేపట్టాలని కోరారు. లేకపోతే ఆందోళనకు దిగుతామన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్

సజ్జల భార్గవ్‌కు బొకే అందజేస్తున్న మహమ్మద్ అలీ ఖాన్

సోషల్ మీడియా కోఆర్డినేటర్‌ను కలిసిన మహమ్మద్ అలీ ఖాన్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

వైసిపి సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల భార్గవ్‌ని వైసిపి నాయకులు అహ్మద్ అలీ ఖాన్ మంగళవారం స్థానిక సూరజ్ గ్రాండ్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

వైయస్సార్ పొలంబడిపై గ్రామసభ

ప్రజాశక్తి - నందికొట్కూరు

రైతులకు వివిధ పంటలపై సంపూర్ణ పరిజ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసేదే డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమం అని, రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ అధికారి షేక్షావలి కోరారు. మంగళవారం మండలంలోని మల్యాల గ్రామంలో ఏర్పాటుచేసిన పొలంబడి గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు అవలంబిస్తున్న పద్ధతులపై పొలంబడి రైతులకు 30 మంది ఎంపిక చేశారన్నారు. కార్యక్రమంలో శాంతి రాజు, ఆత్మ బిటిఎం చక్రవర్తి నాయక్, భాష, పెద్దయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసే వ్యక్తులను మర్చిపోవద్దు

- టిడిపి కర్నూలు ఇన్చార్జి టి జి భరత్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలుకు మంచి చేసే వ్యక్తులను ఎప్పటికి మర్చిపోవద్దని టిడిపి కర్నూలు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ టిజి భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని షరాఫ్ బజార్లో ఆయన పర్యటించారు. వ్యాపారస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే వ్యాపారస్తులకు అంతా మంచే జరుగుతుందన్నారు. కర్నూలులో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. షరాఫ్ బజార్లో వ్యాపారస్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వ్యాపారస్తులకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు అందరి ఆదాయం పెంచుతానని హామీ ఇచ్చారు. ఒక్క కంపెనీ వచ్చినా అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని, వచ్చే ఎన్నికల్లో తనకి ఓటు వేసి తన పాలన చూడాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును చెక్ చేసుకోవాలని సూచించారు.

షరాఫ్ బజార్‌లో ప్రచారం చేస్తున్న టిజి భరత్

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎపి రైతు సంఘం నాయకులు

రబీలోనూ సాగని సాగు

- జిల్లాలో అంతంత మాత్రమే
- సాధారణ సాగులో 42 శాతమే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో వర్ష భావ పరిస్థితుల వల్ల ఖరీఫ్ మాదిరే రబీలోనూ సాగు ముందుకు సాగలేదు.. ఈ ఏడాది ఖరీఫ్ సాగు ఆలస్యమైనప్పటికి పూర్తి స్థాయిలో సాగు సగలేదు. అలాగే రబీలోనూ ఇదే పరిస్థితి నెలకొంది...

జిల్లాలో రబీ సాగు అంతంత మాత్రంగానే ఉంది. సాధారణ సాగులో ఇప్పటి వరకూ 42 వివిధ పంటలు సాగు అయ్యాయి. ఈ ఏడాది రబీ సాగులో అక్కడక్కడా పంటలు వేసుకున్నప్పటికి ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో కేసి, తెలుగు గంగా కింద ఇప్పటికి ఖరీఫ్ స్టాండింగ్ క్రాఫ్ ఉండటం తో పంటలు వేయడానికి వీలు లేదు. అలాగే పంట పూర్తి అయినా మళ్లీ సాగు చేసుకోవడానికి రైతులు సాహసం చేయడం లేదని వ్యవసాయ అధికారులే పేర్కొంటున్నారు. ఈ ఏరియాలో 40 వేల ఎకరాల సాధారణ విస్తీర్ణం ఉండగా ప్రస్తుతం రబీలో కేవలం 5 వేల నుండి 8 వేల ఎకరాల్లోనే సాగు అయినట్లు సమాచారం. ఇంకా 38 వేల ఎకరాలు సాగు కాలేదు. జిల్లాలో గత సంవత్సరం రబీ సీజన్ సాధారణ విస్తీర్ణం 4,63,527 ఎకరాలు కాగా 2,41,817 ఎకరాల్లో రబీ లో వివిధ రకాల పంటలు సాగు అయింది. ఈ ఏడాది రబీలో 4,52,575 ఎకరాలు సాధారణ విస్తీర్ణం కాగా 1,91,690 ఎకరాల్లో మాత్రమే వివిధ రకాల పంటలను రైతన్న సాగు చేసుకున్నారు. ఈ ఏడాది వర్షభావ పరిస్థితులు వల్ల, ప్రాజెక్టులలో నీటి నిల్వలు లేకపోవడం వల్ల రైతాంగం ఇంకా 58 శాతం పంటలు సాగు చేయలేదు. వరి సాధారణ విస్తీర్ణం 72,570 ఎకరాలు కాగా కేవలం 387.5 ఎకరాల్లో మాత్రమే సాగు అయింది. జొన్న సాగు సాధారణ విస్తీర్ణం 77,525 కాగా 66,607.5 ఎకరాల్లో సాగు అయ్యింది. సజ్జ 995 ఎకరాలు సాధారణ విస్తీర్ణం కాగా అసలు సజ్జ సాగు లేదు. మొక్క జొన్న సాధారణ విస్తీర్ణం 24,322.5 కాగా సగైంది కేవలం 6720 ఎకరాల్లో మాత్రమే. కొర్ర 1190 ఎకరాలు సాధారణ విస్తీర్ణం కాగా 90 ఎకరాల్లో మాత్రమే. కందులు సాధారణ సాగు విస్తీర్ణం 6,112.5 ఎకరాలు కాగా 1,442.5 ఎకరాల్లో మాత్రమే సాగు అయింది. పెసర సాధారణ సాగు విస్తీర్ణం 2,045.5 ఎకరాలు కాగా 265 ఎకరాల్లో మాత్రమే పంట సాగు అయింది. మినుము 64, 095 ఎకరాలు సాధారణ విస్తీర్ణం కాగా 27,132.5 ఎకరాల్లో పంట సాగు అయింది. ఉలువలు 2,475 సాధారణ విస్తీర్ణం కాగా 7.5 ఎకరాల్లో మాత్రమే సాగు అయింది. శనగ 1,70,425 ఎకరాల సాధారణ విస్తీర్ణం కాగా 79,085 ఎకరాలు సాగు అయింది. వేరు శనగ 8,377.5 సాధారణ విస్తీర్ణం కాగా 2,112.5 ఎకరాలు మాత్రమే రైతాంగం సాగు చేసుకున్నారు. సీసం 1,565 సాధారణ విస్తీర్ణం కాగా 215 ఎకరాల్లో సాగు అయింది. ఆముదం 477.5 సాధారణ విస్తీర్ణం కాగా 75 ఎకరాల్లో పంట సాగు అయింది. వీటితో పాటు పొగాకు 5,265 ఎకరాల్లో పంట సాగు కావాల్సి ఉండగా 4,954.5 ఎకరాల్లో సాగు అయింది. మిరప 1,375 ఎకరాలు సాధారణ విస్తీర్ణం కాగా 722.5 ఎకరాల్లో సాగు అయింది. ఉల్లి 28,97.5సాధారణ విస్తీర్ణం కాగా 1,102.5 ఎకరాల్లో సాగు అయింది. టమోటా 872.5 సాధారణ విస్తీర్ణం కాగా 210 ఎకరాల్లో పంట సాగు అయింది వీటితో పాటు ఇతరాత్ర పంటలు 120 ఎకరాల్లో సాగు అయింది. ఈ రబీలో ప్రధానంగా వరి సాగు పూర్తిగా తగ్గింది. నామమాత్రంగానే రైతాంగం వరి సాగు చేశారు. అందుకు జిల్లాలో వర్షభావ పరిస్థితులు నెలకొనడం, వర్షపాతం తక్కువ నమోదు కావడం, ఎగువ ప్రాంతాల్లోనైనా వర్షాలు బాగా పడి వచ్చిన వరద నీటితో ప్రాజెక్ట్లు పూర్తి స్థాయిలో నిండుతాయన్న రైతన్న ఆశాలు అడియశలు కావడం, ప్రాజెక్టుల్లో రబీకి సరిపడ నీళ్లు లేకపోవడం జిల్లాలో రబీలో సాగు తగ్గడానికి కారణాలుగా చెప్పుతున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ స్టాండింగ్ పంటలకే సాగు నీరు ఇవ్వడానికి నీటి పారుదల అధికారులు తలలు పట్టుకుంటు న్నారు. రబీలో కేవలం ఆరు తడి పంటలు, వర్షాధార పంటలే వేసుకో వాలని, రబీకి నీళ్లు ఇవ్వలేమని అధికారులు ప్రచారం చేస్తుండటంతో రైతన్నలు పంటలు సాగు చేయడానికి ముందుకు రావడం లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఈ సారి వరి సాగు తగ్గడంతో బియ్యం ధరలు ఆకాశానంటే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.

మహాధర్నాను జయప్రదం చేయండి

ఎపి రైతు సంఘం, కిసాన్ మోర్చా

ప్రజాశక్తి - వెలుగోడు

విజయవాడలో ఈ నెల 27, 28వ తేదీలలో జరుగుతున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, నాయకులు యాదాటి నాగేంద్రుడు కోరారు. మంగళవారం వెలుగోడులో మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ వారు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలన్నింటికీ సమగ్ర ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి ఎంఎ స్పిలను నిర్ణయించి చట్టబద్ధత కల్పించాలన్నారు. ఎలక్ట్రిసిటీ బిల్లును ఉపసంహరించాలని, ఇప్పటికే ఉన్న 24 కోట్ల మీటర్లను తొలగించరాదని, వ్యవసాయ మోటార్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను బిగించరాదని తెలిపారు. కౌలు రైతులతో సహా రైతులందరికీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు అందించాలన్నారు. రైతు పంట రుణాల బకాయిలను ఒక పర్యాయం రద్దు చేసి కేరళ రాష్ట్రంలో మాదిరి రైతు రుణ ఉపశమన చట్టంను పార్లమెంటులో ఆమోదించి చేసి రైతుల ఆత్మహత్యలను అరికట్టాలని కోరారు. కార్పొరేట్ అనుకూల ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని ఉపసంహరించి సమగ్ర ప్రభుత్వంగా పంటల బీమా సంస్థను ఏర్పాటు చేయాలన్నారు. వాతావరణ మార్పు, కరువు, వరదలు, పంట సంబంధిత చీడపీడల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు బీమా పథకం అమలు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో ఈనెల 27, 28వ తేదీలలో జరుగుతున్న మహాధర్నా కార్యక్రమానికి ప్రతి ఒక్కరు కదిలి రావాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మాజీ అధ్యక్షులు గోవిందు, గౌరవాధ్యక్షులు యల్లాల కృష్ణుడు, నాయకులు రమణ, సిఐటియు నాయకులు బాషా తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల : అప్రజాస్వామిక పాలనను సాగిస్తున్న బిజెపిని ఓడించడానికి కార్మికులు, కర్షకులు ఐక్యం కావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆర్.ఈశ్వరయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.సుబ్బ రాయుడు, సిఐటియు జిల్లా నాయకురాలు ఆర్.వెంకటలక్ష్మి, కార్మిక, కర్షకులను కోరారు. మంగళవారం స్థానిక మండలంలోని ఆర్.ఎస్.రంగాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ మద్దిలేటి స్వామి ముఖ ద్వారం దగ్గర కర్షక,కార్మిక, ప్రజాసంఘాల సమన్వయ మండల కమిటీల ఆధ్వర్యంలో ఆటో ప్రచార జాత సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి ఎస్.రాహంతుల్లా, రైతుసంఘం మండల ప్రధాన కార్యదర్శి పి.రామమోహన్,ల అధ్యక్షతన ప్రారంభించారు. అనంతరం అర్.ఈశ్వరయ్య,వి.సుబ్బరాయుడులు మాట్లాడారు. ఆటో ప్రచార జాత కార్యక్రమం ఆర్.ఎస్.రంగాపురం, అర్.అంబాపురం, ఆర్.కొత్తపల్లి, ఆర్.బుక్కాపురం, రహిమాన్ పురం,గూటుపల్లి, హుసేనాపురం,తవిసికొండ, పాపసాని కొట్టాల, బలపాలపల్లె,గోర్లగుట్ట, గ్రామాలలో నిర్వహించారు. రైతు సంఘం మండల అధ్యక్షుడు సీతారాపురం వెంకటేశ్వర్లు, ఎన్.వి.కిష్టన్న,మాబు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వై.శీల యల్లస్వామి,దారం పెద్ద పుల్లారెడ్డి,సిఐటియు మండల నాయకులు కె.రాముడు,ఎం.చంద్ర,జాఫర్, లక్ష్మన్న,ఈడిగ శివ,పుష్పావతి, నాగేంద్రమ్మ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మత్స్య కార్మికులకు ఆర్థిక భరోసా

ఫిష్ ఆంధ్ర యూనిట్ల పంపిణీ
- జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్

టీవీఎస్ ఎక్స్ఎల్ బైక్ తాళాలను లబ్ధిదారులకు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ఓఎన్జిసి కార్యకలపాలతో జీవనోపాధి కోల్పోయిన 23,458 మత్స్యకార కుటుంబాలకు నాలుగవ విడత ఆర్థిక సాయంగా రూ.161.86 కోట్లను ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి నగదు మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్తో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఏపి బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జి.చంద్ర శేఖర్, మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు రాఘవ రెడ్డి, మత్స్య శాఖా సహాయ సంచాలకులు సంధ్యారాణి, మత్స్యకార సొసైటీ సభ్యులు, ఆక్వా రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వం అండగా వుంటూ అనేక రాయితీలు కల్పిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకోడానికి అనేక పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్హులైన లబ్ధిదారులకు టివిఎస్ ఎక్సేల్ బండ్లు, ఫిష్ ఆంధ్ర యూనిట్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి, భద్రతకు భరోసా నివ్వడమే కాకుండా మత్స్య రంగంలో ఎదుర్కొటున్న సమస్యలను పరిష్కరిస్తూ ఆదుకోవడం జరుగుతుందన్నారు. వెలుగోడు రిజర్వాయర్ నందు పి.ఎం.ఎం.ఎస్.వై పథకం ద్వారా సబ్సిడీ కింద 8.75 లక్షల విలువ గల చేపపిల్లలు విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో మత్స్యశాఖ క్రింద వివిధ పథకాల ద్వారా 60 శాతం సబ్సిడీతో అర్హులైన 15 మందిలబ్ధిదారులకు 75 వేల యూనిట్ విలువ గల టివిఎస్ ఎక్సేల్ బైక్ తాళాలు అందచేశారు. అలాగే రూ.50 లక్షల యూనిట్ గల ఫిష్ ఆంధ్ర వాల్యూ ఆడెడ్ యూనిట్ కింద రూ.20 లక్షల సబ్సిడీ మంజూరు చేస్తూ బి.రామలక్ష్మమ్మ లబ్ధిదారురాలికి ప్రొసీడింగ్ పత్రాలు కలెక్టర్ అందజేశారు. జిల్లాలోని ఒక రిజర్వాయర్, 4 చెరువులలో మొత్తం రూ.6,35,880 విలువ గల చేపపిల్లలని విడుదల చేయుటకు మత్స్యకార సంఘాలకు ప్రొసీడింగ్స్ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని మత్స్య సహకార సంఘాల సభ్యులు, ఫిష్ ఆంధ్ర లబ్దిదారులు, మత్స్య అభివృద్ధి అధికారి పామన్న, తదితరులు పాల్గొన్నారు.

విక్షిత్ భారత్ సంకల్ప యాత్రకు పటిష్ట ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ నెల 25 నుండి వచ్చే ఏడాది జనవరి 26 వరకు 60 రోజుల పాటు నిర్వహించే విక్షిత్ భారత్ సంకల్ప యాత్రకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బం దీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహణపై జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25 నుండి ప్రారంభమయ్యే విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతం అయ్యేందుకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసుకోవాలని సంబంధిత 17 శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. 60 రోజుల పాటు జరిగే ఈ సంకల్ప యాత్రలో సంబంధిత అధికారులు భాగస్వాములై జిల్లా, మండల, పట్టణ స్థాయి కమిటీలతో పాటు గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకొని చేసుకోవాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సంక్షేమ పథకాల్లో కేంద్ర ప్రభుత్వం వాటా ఉన్న పథకాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇంకా పథకాల లబ్ధి పొందని వారిని గుర్తించి వారు సద్వినియోగం చేసుకునేలా అధికారులందరూ చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సజావుగా అమలు అయ్యేందుకు వీలుగా గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ కిందిస్థాయి వరకు ఎంతగానో తోడ్పడుతోం దన్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను గ్రామీణ, పట్టణ ప్రాంతా ల్లో సమర్థవంతంగా అమలు చేసేందుకు కార్యోన్ముఖులు కావాలన్నారు. స్వాగత, ఉత్సవ, కల్చర్ 17 కమిటీలు కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య శిబిరాలు నిర్వహించి రక్తహీనత లోపం ఉన్న మహిళలను, గర్భిణీలను, పిల్లలను గుర్తించి తగు చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యాధికా రులను ఆదేశించారు. ఆధార్ సర్వీసులు, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన, సురక్షా భీమా యోజన, పోషణ శక్తి నిర్మాణ అభియాన్, జన్ ధన్ యోజన వంటి పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి కార్యక్రమ నోడల్ అధికారి మంజుల వాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా 34 ప్రభుత్వ శాఖల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లి ప్రచారం చేసేందుకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించామని వివరించారు. కేంద్రం నుండి వచ్చే 4 వాహనాల ద్వారా రోజుకు రెండు గ్రామాలు చొప్పున 489 గ్రామాల్లో పర్యటించే విధంగా ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈనెల 24, 25, 26, 28 తేదీల్లో ప్రచార వాహనాలు జిల్లాకు రానున్నాయని ఆమె తెలిపారు.

సిఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి-డోన్

సిఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న కౌన్సిలర్ టీఈ.దినేష్ గౌడ్

సిఎం సహాయ నిధి చెక్కును డోన్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డుకు చెందిన కుమ్మరి నాగ విజయ్ కుమార్కు కౌన్సిలర్ టీఈ.దినేష్ గౌడ్ అందజేశారు. కుమ్మరి నాగ విజయ్ కుమార్కు నాలుగు నెలల క్రితం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆయనకు చెయ్యి విరగడంతో అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ అపోలో హాస్పిటల్లో చికిత్స పొంది ఆపరేషన్కు సొంత ఖర్చులు పెట్టుకున్నారు. సమస్యను 13వ వార్డు కౌన్సిలర్ టీఈ.దినేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా లక్ష రూపాయలు మంజూరు అయ్యింది. సంబంధిత చెక్కును విజయ్ కుమార్కు మంగళవారం టీఈ.దినేష్ గౌడ్ అందజేశారు. విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి, టీఈ.దినేష్ గౌడ్కు ధన్యవాదాలు తెలిపారు.

దస్తావేజు లేఖరులు పెన్ డౌన్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద మంగళవారం దస్తావేజు లేఖరులు పెన్డౌన్ చేసి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేమ్ 2.0 ద్వారా ప్రజలకు నష్టం కలుగుతుందని దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్స్కు జీవనోపాధి పోయే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై తాము నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈనెల 20 నుండి 25 వరకు పెన్డౌన్ చేస్తున్నామని అందుకు ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు ఎస్.మహబూబ్ బాషా, సంజీవ నాయుడు, లూకయ్య, రామసుబ్బయ్య, జి. మహబూబ్ బాషా, ముస్తాక్, జబ్లూన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దస్తావేజు లేఖరులు

24న సామాజిక సాధికార బస్సు యాత్ర

ప్రజాశక్తి - ఆత్మకూర్

వైసిపి చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఈ నెల 24వ తేదీన ఆత్మకూరుకు రానుంది. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్యకర్తల సమావేశాలు ముమ్మరం చేశారు. శ్రీశైలం నియోజకవర్గంలోని శ్రీశైలం, ఆత్మకూర్, వెలుగోడు, బండి ఆత్మకూర్, మహానంది మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పొదుపు గ్రూపు సభ్యులతో ముమ్మరంగా సమావేశాలను చేపడుతున్నారు. ఇటీవల టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్రకు వచ్చిన జనం కంటే ఇంకా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలించేందుకు ఆయన కార్యకర్తలను సిద్ధం చేస్తున్నారు. ఈ నెల 24వ తేదీన వైఎస్ఆర్ స్మృతివనంలో 200 మంది తటస్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడంతో పాటు అక్కడి నుండి భారీ మోటార్ సైకిల్ ద్వారా బస్సు యాత్రకు స్వాగతం పలకనున్నారు. ఆత్మకూరు పట్టణంలోని నంద్యాల టర్నింగ్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారు. బస్సు యాత్ర ఆత్మకూరు చేరుకునేలోపే వివిధ మహిళా బృందాల కళారూపాలు. అదిలాబాద్కు చెందిన కొమ్ము డోలు కోలాటాలు, జానపద కళాకారుల నృత్యాలు ఏర్పాటు చేస్తున్నారు. గత కొద్ది రోజుల నుండి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి తనయుడు శిల్పా కార్తీక్ రెడ్డిలు కార్యకర్తల సమావేశాలు నియోజవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. సామాజిక సాధికార బస్సుయాత్ర వచ్చే ప్రధాన రోడ్డు వెంట భారీ ఎత్తున ఫ్లెక్సీలు, వైసిపి తోరణాలు, జెండాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసే విధంగా కార్యకర్తలకు బాధ్యతలను అప్పగించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ జరగబోతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు గుర్తించుకునే విధంగా చేపట్టేందుకు ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నట్టు తెలుస్తుంది.

- విజయవంతం కోసం ఎమ్మెల్యే ముమ్మర సమావేశాలు

డిఆర్ఓకు వినతి పత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

40 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరిక

ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలో చేరుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని బీసీ కాలనీ ఉమర్ మజీద్ ఏరియాకు చెందిన 40 కుటుంబాలు టిడిపిని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో మంగళవారం వైసీపీలో చేరాయి. బీసీ కాలనీకి చెందిన షేక్ హుస్సేన్, గౌండ రఫీ, గౌండ మక్బుల్ ,మౌజన్ హుస్సేన్ సా, డ్రైవర్ రసూల్, జహంగీర్, అన్వర్, బాబయ్య, ఆమీన్, ఇస్మాయిల్ ఖాన్, కార్పెంటర్ మా భాష, కరెంట్ ఖాదర్, వలీ, అబ్దుల్లా, షేక్షా కమాల్ భాష ,మక్బూల్ బాషా, మహమ్మద్ రఫీ, తదితరులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా జరుగుతుండడంతో వాటికి ఆకర్షితులై టిడిపిని వీడి 40 కుటుంబాలు వైసీపీలో చేరారన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలోనే పయనిస్తూ మెరుగైన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను చేస్తున్నట్లు తెలిపారు. బనగానపల్లె పట్టణంలో 22 కోట్ల రూపాయలతో 100 పడకల ఆసుపత్రి, ఎనిమిది కోట్ల రూపాయలతో జిఎం టాకీస్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు రోడ్డు డబుల్ రోడ్డు తో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొలిమిగుండ్ల నుంచి బనగానపల్లె వరకు నేషనల్ హైవే 544 డి పరిధిలో ఉందని వాటికి టెండర్లు వేయడం జరిగిందని, పనులు త్వరలోనే మొదలు పెడతామని తెలిపారు. వైసిపి నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అత్తార్ జాహిద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్ సైకిల్ షాప్ మహబూబ్ వలీ, గౌస్ పీరా,షేక్ హుస్సేన్ వలి అలియాస్ పెద్దన్న ,షేక్ హుస్సేన్, మహమ్మద్ హుస్సేన్, పాంషా ,కార్పెంటర్ షాషా, నాయకులు పాల్గొన్నారు.

మాధవస్వామి అక్రమ సస్పెన్షన్ను రద్దు చేయాలి

- ఉపాధ్యాయ సంఘాలు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర)లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేస్తున్న శ్రీ మాధవస్వామిని అక్రమంగా సస్పెండ్ చేశారని, వెంటనే సస్పెండ్ రద్దుచేసి విధులలో చేర్చుకోవాలని ఫ్యాఫ్టో జిల్లా సెక్రెటరీ జనరల్ సుబ్బన్న ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారికి పుల్లయ్యకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఫ్యాఫ్టో నాయకులు మాట్లాడుతూ బనగానపల్లె పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జానకి విద్యార్థులను, ఉపాధ్యాయులను దుర్భాషలాడుతూ, అనరాని మాటలతో దూషిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా జిల్లా ఫ్యాఫ్టో చైర్మన్, ఏపీటీఎఫ్1938 జిల్లా అధ్యక్షుడు అయిన మాధవస్వామి పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ తరగతి టీచర్గా తొలగిస్తూ, విద్యార్థుల సమక్షంలో అవమానకరంగా మాట్లాడారు. పాఠశాలకు తాను ప్రధానోపాధ్యాయురాలనని తన ఇష్టం వచ్చినట్లు తన పాఠశాలలో చేస్తానని తెలుపుతూ, విద్యార్థినిలను బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లాలని హుకుం జారీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలిపై సమగ్ర విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మాధవస్వామి అక్రమ సస్పెన్స్ రద్దుచేసి,వెంటనే విధులకు తీసుకోవాలని వారు కోరారు.

బెలుం గుహలను సందర్శించిన ఢిల్లీ అధికారులు

బెలూం గూహల్లో అధికారులు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బెలుం గుహలను ఢిల్లీ సెక్రటేరియట్ నూతన సెక్షన్ అధికారులు మంగళవారం సందర్శించారు. కొలిమిగుండ్ల మండల అధికారులు ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, బెలుం గుహల సిబ్బంది వారికి బెలుం గుహలలో స్వాగతం పలికారు. భారత్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ సెక్రటేరియట్లో నూతనంగా నియమించబడ్డ కామన్ గ్రాడ్యుయేట్ లెవెల్ సెక్షన్ అధికారులు సందర్శిస్తున్నారు. సందర్శనలో భాగంగా 35 మంది సెక్షన్ అధికారులు గుహలలోని చలపతి రెడ్డి హాలు,మాయా మందిర్,కోటిలింగాలు ఊడలమర్రి,పాతాళ గంగ,సన్యాసి పానుపు తదితర వాటిని వారు వీక్షించారు. గుహలు ఏర్పడిన విధానాన్ని, ప్రాముఖ్యతను గైడ్ వారికి వివరించారు. భూ అంతర్భాగంలో ఏర్పడిన బెలుం గుహలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని ప్రతి ఒక్కరూ సందర్శించి ఆనందాన్ని పొందాలని వారు ఆకాంక్షించారు. భారత్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రాలు, చారిత్రక ప్రదేశాలు,సాంస్కృతిక వారసత్వ పురాతన ప్రదేశాలు,ప్రసిద్ధ ప్రదేశాలను ఢిల్లీ సెక్రటేరియట్ లో నూతనంగా నియమిం చబడ్డ కామన్ గ్రాడ్యుయేట్ లెవెల్ సెక్షన్ అధికారులు సందర్శిస్తున్నారు. తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి శ్రీహరివీరి వెంట కార్యదర్శులు నరేష్,పర్వీజ్ సిబ్బంది బెలుం గుహలు తదితరులు పాల్గొన్నారు

ఎంఇఒ-1ను నియమించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - సంజామల

మండలానికి ఎంఈఓ-1ను నియమించాలని యుటిఎఫ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ కోరారు. మంగళవార వారు మాట్లాడుతూ ఎంఈఓ -ను నియమించి తమ సమస్యలు తీర్చాలని కోరారు. నవంబర్ 25వ తేదీ లోపల బిల్లును సబ్మిట్ చేయకపోతే జీతాలు రావని ఆయన తెలిపారు. కావున దయవుంచి ఎంఈఓ 1 నియమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వెంకటయ్య, నబి రసూల్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ధృతరాష్ట్ర పాలన : టిడిపి

ప్యాపిలి : బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకుల

నందికొట్కూరు : కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ప్యాపిలి

రాష్ట్రంలో వైసిపి ధృతరాష్ట్ర పాలన సాగుతోందని, జగన్ పాలనలో అవినీతి, అరాచకం, అప్పులు తప్ప ఇంకేమీ కనిపించడం లేదని టిడిపి డోన్ నియోజకవర్గ ఇన్చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం మండలంలోని కొమ్మెమర్రి గ్రామంలో నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి మినీ మేనిఫెస్టో పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రమ మైనింగ్, భూ మాఫియా, గంజాయి స్మగ్లింగ్ ఇలా అన్నింటిలోనూ వైసిపి నాయకులే ఉన్నారన్నారు. ల్యాండ్, శాండ్, ఎడ్యుకేషన్ ఇలా అన్ని రంగాల్లో కుంభకోణాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ధ్వజమెత్తారు. ఇలాంటి అవినీతి ప్రభుత్వాన్ని, అన్యాయ, అరాచక పాలనను ఎక్కడా చూడలేదన్నారు. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తేవాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు కాటమయ్య, రాఘవేంద్ర, రామసుబ్బయ్య, సుదర్శన్, మురళి, మహేశ్వర్ రెడ్డి, లాల్ రెడ్డి, సురేంద్ర చౌదరి, స్థానిక నాయకులు వెంకట రాముడు, రాంప్రసాద్, రంగస్వామి, రామకృష్ణ, మల్లికార్జున, మనోహర్, మహిళలు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** నందికొట్కూరు పట్టణంలోని 8వ వార్డులో టిడిపి లీగల్ సెల్ అధికార ప్రతినిధి జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అందరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి, జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపాలని కోరారు. కార్యక్రమంలో జయసూర్య, జాకీర్ హుస్సేన్, నాగముని, ముర్తుజావలి, జమీల్, రసూల్, బాబుసాహెబ్, బాబుల్, రాజన్న, కళాకార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి ముస్లిం మైనార్టీ నియోజకవర్గం అధ్యక్షులు రాయలసీమ సలాం పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని బీసీ రాజారెడ్డి కాలనీ, ఒకటో వార్డు బూత్ నంబర్ 83లో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగమని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెల్డర్ జాకీర్, కార్యకర్తలు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** మాజీ శాసన సభ్యులు బిసి జనార్ధనరెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ కోరుమానుపల్లె గ్రామంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసి ఇందిర గ్రామంలో ఇంటింటికి తిరిగి అధికారంలో వస్తే చేపట్టే పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంవి శివరామిరెడ్డి, టిడిపినాయకులు, క్లస్టర్ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె : కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

మేనిఫెస్టో వివరాలు వెల్లడించిన బిసి ఇందిర

పాములపాడు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

బండి ఆత్మకూర్ : మాట్లాడుతున్న ఎంపిపి డి.చిన్న సంజీవరెడ్డి

ప్యాపిలి(యాడ్ న్యూస్) జెండాను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

ప్రజల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాములపాడు

రాష్ట్ర ప్రజల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. మంగళవారం మండలంలోని మద్దూరు గ్రామంలో పల్లెకు వెళ్దాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆర్థర్ హాజరయ్యారు. గ్రామానికి వచ్చిన పథకాలను ఆయన వివరించారు. గ్రామ అభివృద్ధికి వచ్చిన నిధులను వివరించి, మొత్తం పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైసిపి జెండాను ఎగరవేసి అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందజేస్తుందన్నారు జగనన్న ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సరోజినీ వర్జినీయ, ఇఒఆర్డి శ్రీనివాసులు నాయుడు, బాలాజీ నాయక్, ఎంపీటీసీ బషీర్ అహ్మద్, వేంపేంట సర్పంచ్ మాణిక్యమ్మ, ఇస్కాల సర్పంచి మౌలాలి, వైసీపీ మండల నాయకులు రమణారెడ్డి, జూటూరు మధు, డైరెక్టర్ రామసుబ్బయ్య, భీమ శేఖర్, రాజన్న, స్వామి దాసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఐ అశోక్‌ను సన్మానించిన ఎమ్మెల్యే ఆర్థర్ : కిడ్నాప్ గురైన విద్యార్థి విష్ణువర్దన్‌ను పాములపాడు ఎస్సై జి.అశోక్ సిబ్బందితో కలిసి ఒకరోజు వ్యవధిలో కిడ్నాపర్ నుండి బాలుని తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పజెప్పినందుకు ఎస్ఐను ఎమ్మెల్యే ఆర్థర్ అభినందించి సన్మానించారు. **బండి ఆత్మకూర్ :** రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాలంటే మళ్ళీ వైసిపి ప్రభుత్వమే రావాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అన్నారు. మండలంలోనిపెద్దదేవలాపురం గ్రామంలో పరమటూరు సహకార సంఘం బూరం శివలింగం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విక్రమ్ సింహ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన పల్లెకు పోదాం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి దేశు వెంకట్రాంరెడ్డి, వైసిపి నాయకులు డి బాబు, జున్ను కృష్ణారెడ్డి, పార్నపల్లి సర్పంచ్ షబ్బీర్ అహ్మద్, చిట్టన్న, ఎండూరు విష్ణువర్దన్, పల్లె సోమశేఖర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. **చాగలమర్రి :** ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరల రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగనన్న కావాలని మండలాధ్యక్షుడు వీరభద్రుడు, జిల్లా జెసిఎస్ అధ్యక్షుడు షేక్ బాబులాల్, వైసీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని డివని పెంట గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించి వైయస్సార్ కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల ద్వారా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు అందించిన ఆర్థిక సహాయ జాబితాను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారని కొనియాడారు. నవరత్నాల ద్వారా అమలు చేస్తున్న

పాములపాడు : ఎస్ఐ అశోక్‌ను సన్మానించిన ఎమ్మెల్యే ఆర్థర్

సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా, తహసిల్దార్ సుభద్రమ్మ, ఎంపిటిసి శంకరీ బాయ్, మండల ఏఈ కొండారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఉప్పలపాటి రవి, సాగునీటి సంఘ అధ్యక్షుడు శేష రమేష్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, మాజీ సాగునీటి సంఘ అధ్యక్షుడు శ్రీధర్, తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, వైసిపి నాయకులు సుబ్బయ్య, వీరయ్య, ముల్లా ఖాదర్బాషా, అబ్దుల్లా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను దాదాపు నూటికి వంద శాతం అమలు చేశారని, ఈ ఘనత ఆయనకే దక్కుతుందని నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 14వ సచివాలయంలో పరిధిలో 13, 27వ వార్డు కౌన్సిలర్లు పాతకోట శాంత కుమారి, సమీరా భాను ఆధ్వర్యంలో 'ఎపికి జగనే ఎందుకు కాలవాలంటే' నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రాహత్ జబ్బార్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, పట్టణ ఉపాధ్యక్షులు ఉపేంద్ర రెడ్డి, చింతా విజ్జి, కౌన్సిలర్లు లాలు, అబ్దుల్ రావూఫ్, హమీద్, పట్టణ ప్రధాన కార్యదర్శి మార్కెట్ రాజు, వైఎస్ఆర్సీపీ నాయకులు బద్దుల శ్రీకాంత్, డి.రమేష్, పి.రమేష్, శాలి బాషా, విఆర్.శీను, కురువ శీను, ఎళ్ళయ్య ఆచారి, లడ్డు తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** మండలంలోని కొణిదెల గ్రామంలో నాయకులు సురేష, ప్రతాపరెడ్డి, కాంతారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు రవియాదవ్ పాల్గొన్నారు. కొణిదెల గ్రామానికి అందిన సంక్షేమ పథకాల బోర్డును స్థానిక నాయకులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపిపి మురళి కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ రాహత్ జబ్బార్, నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ లక్ష్మి కాంత్ రెడ్డి, వైస్ ఎంపిపి పబ్బతి జ్యోతి, పబ్బతి రవి, జెసిఎస్ కన్వీనర్ ఓంకార్ రెడ్డి, బైరెడ్డి శ్రీధర్ రెడ్డి, గోవుల నాగశేషన్న, నాగటూర్ రియాజ్, నాగటూరు ప్రశాంత్ రెడ్డి, బాలపీరా, అమర్నాథ్ రెడ్డి, బాలస్వామి, అయ్యన్న, కురువ చికెన్ మల్లయ్య, ఎంపిటిసిలు సురేష్, నాగేశ్వరావులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన నవరత్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా అన్నారు. పట్టణంలోని ఇందిరానగర్ 6వ సచివాలయం పరిధిలో వై ఏపి నీడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా చైర్మన్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పెనుకొండ శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మూల రాజగోపాల్, వైసిపి పట్టణ అధ్యక్షుడు ఎస్ఎస్.సయ్యద్ మీర్, వార్డు కౌన్సిలర్లు పాణ్యం పార్వతి, మిట్టకందాల మహబ్‌తులా, సచివాలయ కన్వీనర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు. **ప్యాపిలి :** ప్రతి పేదవానికి సంక్షేమం పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వం ధ్యేయమని జెడ్పిటిసి బోరెడ్డి శ్రీరామారెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ప్యాపిలి మండల జలదుర్గం గ్రామ సచివాలయంలో బోర మల్లికార్జున రెడ్డి అధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగనన్న, ఎపికి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి జలదుర్గం-2గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇఒఆర్‌డి బాలకృష్ణ, చంద్రకళాధర్ రెడ్డి, నాగభూషణరెడ్డి, వైసిపి సర్పంచి దస్తగిరి, జమాల్ సాహెబ్, కో అప్షన్ మెంబెర్స్ రసూల్, విశ్వనాథ్ రెడ్డి, కొండారెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, బాల మద్దయ్య, విశ్వనాథ్ రెడ్డి, శివనాగి రెడ్డి, క్రిష్ణ, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ డాక్టర్ ఆసియా

నందికొట్కూరు : కరపత్రాలను అందజేస్తున్న రవియాదవ్, నాయకులు

చాగలమర్రి : మాట్లాడుతున్న నాయకులు

నందికొట్కూరు : పథకాల బుక్‌లెట్‌లను అందజేస్తున్న నాయకులు

ముగిసిన కబడ్డీ శిక్షణ శిబిరం

ప్రజాశక్తి - పగిద్యాల

పగిద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉమ్మడి కర్నూలు జిల్లా బాలుర అండర్-17 కబడ్డీ శిక్షణ శిబిరం ముగిసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత వారం రోజుల నుంచి ఉమ్మడి కర్నూలు జిల్లా అండర్-17 కబడ్డీ శిక్షణ శిబిరం పూర్తి చేసుకుందన్నారు. ఈ జట్టు చిత్తూరు జిల్లాలో ఈ నెల 24 నుంచి 27 వరకు జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటుందన్నారు. క్రీడాకారులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్ మియ్య, క్రీడా శ్రీ తోకల పితాంబం రెడ్డి, కోచ్ శివ, రామ్ నాయక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

- మూడ్రోజుల క్రితం భర్త మృతి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

భార్యాభర్తల ఫైల్ ఫోటో

నందికొట్కూరు పట్టణానికి చెందిన సోమిశెట్టి వీరయ్య (66), సోమిశెట్టి శివానందమ్మ (54) దంపతులు రోడ్డు ప్రమాదంలో గాయపడి మూడ్రోజుల వ్యవధిలో ఇద్దరూ మృతి చెందారు. వివరాలు.. నందికొట్కూరు పట్టణానికి చెందిన సోమిశెట్టి వీరయ్య, సోమిశెట్టి శివానందమ్మ దంపతులు గత శనివారం 10-బొల్లవరం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి స్కూటర్‌పై వెళుతూ అదుపు తప్పి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో భార్యాభర్తలిద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వీరయ్య అదే రోజు అర్ధరాత్రి, శివానందమ్మ మంగళవారం ఉదయం కోలుకోలేక మృతి చెందారు. మూడు రోజుల వ్యవధిలోనే ఇద్దరూ మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

చెరువులకు నీటిని నింపే కార్యక్రమం పారంభం

- సీఎంకు, మంత్రికి ఎంపిపి కృతజ్ఞతలు

ప్రజాశక్తి-డోన్

నీరు వచ్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

హంద్రీనీవా నుంచి చెరువులకు నీటిని నింపే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం డోన్ నియోజకవర్గం పరిధిలో 36 చెరువులకు నీళ్లు నింపే కార్యక్రమంలో భాగంగా కొచ్చేరువుకు నీటిని వదిలారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఆర్థిక మంత్రి బుగ్గనకు కృతజ్ఞతలు తెలిపారు. గత పాలకులు ఎప్పుడు కూడా రైతులకు మంచి చేసిన దాఖలాలు లేవని రైతులు బాగుంటేనే అందరూ బాగుంటారని జగనన్న ప్రభుత్వంలో గ్రామాల స్వరూపం మారిందన్నారు. రూ. 250 కోట్లతో మొత్తం 777 చెరువులను నింపే కార్యక్రమాన్ని విజయవంతం చేసి కరువు పీడిత ప్రజలకు మేలు చేయాలన్నారు. 2024 ఎన్నికలలో బుగ్గనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. కొచ్చేరువుకు హంద్రీనీవా నీరు వచ్చిన ఆనందంలో గంగమ్మకు పూజ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొచ్చేరువు సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, వైసీపీ నాయకులు మధుసూదన్ రెడ్డి, కృష్ణా రెడ్డి,పెరన్న, రమణయ్య శెట్టి, బీరప్ప, నాగేశ్వర రావు, కెపి రాజు పాపన్న, చింతల పేట సర్పంచ్ సూర్య నారాయణ,గంగాధర్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి మద్దిలెటి గోసానీ పల్లె మాధవ స్వామి, మధుసూదన్ రెడ్డి రాజు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి సీనియర్ నేత గొట్లూరు రామకృష్ణారెడ్డి మృతి

- నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే గంగుల

నివాళులు అర్పిస్తున్న మాజీ విప్ దంపతులు,ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణములోని పద్మ వీధికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు గొట్లూరు రామకృష్ణారెడ్డి మంగళవారం అనారోగ్యంతో మరణించారు. గొట్లూరు రామకృష్ణారెడ్డి కుటుంబం గంగుల కుటుంబానికి ఎనలేని సేవలు అందించారు. రాజకీయంగా వారికి చేదోడు వాదోడుగా ఉన్నారు. గొట్లూరు రామకృష్ణారెడ్డి భౌతిక కాయాన్ని మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర జలవనుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, గంగుల ఇందిరమ్మ దంపతులు, ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా వారి కుమారులు కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, రఘులను ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అలాగే మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి కుమారుడు గంగుల ఫణి కృష్ణారెడ్డి రామకృష్ణారెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర వైసిపి మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, పెట్రోల్ బంక్ నరసింహారెడ్డి తోపాటు అనేకమంది పుర ప్రముఖులు, నియోజకవర్గ ప్రజలు పూలమాలవేసి నివాళులు అర్పించారు.

రైతుల సంతోషమే ధ్యేయం : భూమా

భూమా అఖిలప్రియ తో రైతులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రైతుల సంతోషమే తమ ధ్యేయమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. సిరివెళ్ల మండల టిడిపి కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గుంపర మాను దిన్నే గ్రామ టిడిపి నాయకులు మోహన్ రెడ్డి, ప్రతాపరెడ్డితో కలిసి గుంపరమాను దిన్నే, బత్తలూరు గ్రామానికి చెందిన రైతులు గత వారం రోజుల కిందట తమకు సాగునీరు అందడం లేదని సహాయం చేయాలని భూమా అఖిలప్రియను కలువగా రైతుల విజ్ఞప్తి మేరకు ఆమె కేసీ కెనాల్ పరిధిలోని బత్తలూరు ఛానల్‌ను సందర్శించి ఉన్నతాధికారులతో మాట్లాడి దాదాపు 1000 ఎకరాలకు సాగునీరు అందేలా చేశారు. సాగునీరు వచ్చేలా సహాయం చేసి ఎండిపోతున్న తమ పంటలను కాపాడిన భూమా అఖిల ప్రియను మంగళవారం ఆమె స్వగృహంలో రైతులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

సుండిపెంట గ్రామంలో భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం డిమాండ్ చేశారు. మంగళవారం సున్నిపెంట కాలనీలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం, ఏ.బెనహర్‌లు భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై మాట్లాడారు. సుండిపెంట గ్రామంలో భూకబ్జాలు జరుగుతున్నాయని, అక్రమ నిర్మాణాలు ఆపాలని గత రెండు నెలల క్రితం జిల్లా కలెక్టర్, అధికారుల ఆదేశాలతో భవన నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. దీంతో భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. గత 40 ఏళ్లుగా శ్రీశైలం ప్రాజెక్టులో ఎటువంటి ఇల్లు లేని వారు, కొత్తగా నిర్మాణం చేసుకున్న వారి ఇళ్ళకు నోటీసులు ఇచ్చి ఆపటం బాధాకరమన్నారు. అలాగే ఉన్న ఇంటిని పడేసుకొని సగం మధ్యలో నిర్మాణమై ఆగిపోవడంతో దిక్కు తెలియని పరిస్థితిలో కొంత మంది పేద, మధ్య తరగతి కుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మండల రెవెన్యూ, గ్రామ పంచాయతీ ద్వారా సమగ్ర విచారణ జరిపించి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు.

36 మందికి కంటి చికిత్స అవసరం

ప్రజాశక్తి - కొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మండలంలోని ఆయా గ్రామాల నుంచి 36 మందికి కంటి చికిత్సలు అవసరమున్నట్లు వైద్యాధికారులు గుర్తించారు. వారిని వైద్యులు దీపానాగవేణి, విజయేంద్రవర్మ, జబీర్‌లు మంగళవారం కంటిచికిత్సల నిమిత్తం కంటివైద్య నిపుణులు షేక్షావలి ఆధ్వర్యంలో నంద్యాలకు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కొత్తపల్లి, గోకవరం, ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల నుంచి 36 మందిని గుర్తించామన్నారు. ఇందులో ఎర్రమఠం-10, గోకవరం-7, దుద్యాల-12, నందికుంట-6, గువ్వలకుంట్ల-5, శివపురం గ్రామాల నుంచి 6 మందిని కంటి శుక్లాలకు చికిత్స నిమిత్తం నంద్యాల శాంతిరాం జనరల్ వైద్యశాలకు పంపించామన్నారు. కార్యక్రమంలో సీహెచ్ బాలకృష్ణ, వైద్యసిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి వనదేవతల విగ్రహ ప్రతిష్ట

గడివేముల : మండల కేంద్రంలోని కొట్టిపోలూర్ రహదారిలో కుందూ నది ఒడ్డులో ఉన్న రాములమ్మ వనములో దాతల సహకారంతో నిర్మించిన శ్రీరాములమ్మ, లక్ష్మమ్మ, శీతల దేవి, రామేశ్వర స్వామి ల ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

కుల గణన సర్వేపై శిక్షణ


అవగాహన కల్పిస్తున్న ఈవో పీఆర్డి, పర్యవేక్షణ అధికారి

ప్రజాశక్తి - రుద్రవరం

కుల గణన సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఇఒపిఆర్‌డి శ్రీనివాస శర్మ, పర్యవేక్షణ అధికారి వరలక్ష్మి తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లకు మొదటి విడతగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాన్నారు. ఇందులో ఆలమూరు, చిన్నకంబలూరు, చిత్రేని పల్లి, కోటకొండ, మందలూరు, ముత్త లూరు, నరసాపురం, పెద్ద కంబలూరు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లకు కుల గణన ఏ విధంగా చేయాల అంశాలపై అవగాహన కల్పించారు. సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు. **గడివేముల :** మండల పరిషత్ కార్యాలయం నందు గని, మంచాలకట్ట, కొట్టిపోలురు, గడివేముల, బిలకల గూడూర్ గ్రామపంచాయతీ కార్యదర్శుల కు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు ఈవో ఆర్ డి కాలికే బాష కుల గణనపై శిక్షణ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గురునాథం తదితరులు తెలిపారు.

ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు 2023-24 సంవత్సరమునకు గాను అన్యువల్ వర్క్ ప్లాన్ అండ్ బడ్జెట్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఆర్ కోటయ్య, ఎన్ లక్ష్మి, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్‌పిలు రామయ్య, శ్రీను ఎంఐఎస్ కోఆర్డినేటర్ శేఖర్, ఐఈఆర్‌పి ఖాదర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చే విద్యా సంవత్సరం సంబంధించి బడ్జెట్ ఎంత అవసరమవుతుందో ప్రధాన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల నుంచి వివిధ ప్రొఫార్మాలు ఫిలప్ చేసి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

'ఫ్యామిలీ డాక్టర్'ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - బనగానపల్లె

విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఫ్యామిలీ డాక్టర్ సేవలను సద్వినియోగం చేసు కోవాలని ఆర్‌బిఎస్‌కె (రాష్ట్రీయ బాల్ స్వాస్త్య కార్యక్రమం) డాక్టర్ కాంతారావు తెలిపారు. మంగళవారం మండల ంలోని అప్పలాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ శంకరుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల పరీక్షలను నిర్వహించారు. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఎల్‌హెచ్‌పికి సంబంధించిన యాప్‌ను ఆయన తనిఖీ చేసి వారికి సలహాలు సూచనలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా పిల్లలలో రక్తహీనత దీర్ఘ దీర్ఘకాలిక వ్యాధులు మొదలైన వాటి గురించి తెలుసుకొని ఉచిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - బేతంచెర్ల

మృతి చెందిన మహేశ్వరి

వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బేతంచర్ల పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో చోటు చేసుకుంది. వివరాల మేరకు.. శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న తెలుగు మహేశ్వరి (34) మంగళవారం నాడు కూతురు, కుమారుడు స్కూలుకు వెళ్లిన తర్వాత ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకుంది. స్కూల్ నుండి పిల్లలు ఇంటికి వచ్చేసరికి తల్లి ఉరేసుకున్నట్లు గుర్తించి స్థానికులకు తెలిపారు. సమాచారాన్ని స్థానిక పోలీసు వారికి తెలియజేయగా పోలీసు వారు ఏఎస్ఐ లింగమయ్య, కానిస్టేబుల్ సుబ్బరాయుడు సంఘటన స్థలానికి చేరుకోగా అప్పటికే మహేశ్వరి మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త మధు శేఖర్ పాలిష్ కటింగ్‌కు వెళ్తూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఏఎస్ఐ లింగమయ్య కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

డ్రోన్‌తో భూ సర్వే

ప్రజాశక్తి - పగిద్యాల

డ్రోన్‌తో భూమి సర్వే చేపడుతున్నట్లు సర్వేయర్ శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. డ్రోన్‌తో చేపట్టనున్న భూ సర్వేను మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్ శ్రీనివాసులు మాట్లాడారు. ఈ డ్రోన్ విమానం ఆకారంలో ఉంటుందని, దీంతో పొలాలు, స్థలాలు సర్వే చేయవచ్చన్నారు. ఈ డ్రోనర్ దాదాపు 120 కిలోమీటర్ల ఎత్తుకు వెళుతుందని, 1500 ఎకరాలను సర్వే చేస్తుందన్నారు. టెక్నాలజీని ఉప యోగించి భూ సర్వేను త్వరగా చేసే అవకాశం ఉంటు ందన్నారు. పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, సర్పంచి పెరుమాళ్ళ శేషన్న తదితరులు పాల్గొన్నారు.


డ్రోన్ కెమెరాతో భూమి సర్వే పరిశీలన